Reg. No. 1118. విడివర్తిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Monday, 24-5-43 No. 44

జాతీయ ప్రభుత్వమును ఏర్పరుప వలయును

విజయలక్ష్మి - ఇందిరల యింటర్వ్యూ మెంటు

ఈ వుత్తరువుప్రకారం తాము వుండలేమనుట

అలహాబాదు, మే 23:—

శ్రీమతి విజయలక్ష్మి పండిటు, శ్రీమతి ఇందిరాగాంధిగార్లను యీమధ్య నయినిటాలు జెరసాలకుంచి వదిలేశారు. ఆల్మోరా జిల్లాలో ఆర్. ఎస్. పండిటుగారి కౌలు ఎస్టేటుకు వెళ్లి వీరుకక్కడనే వుండవలెను. ఆల్మోరా డిప్యూటీ కమీషనరు తరుచుగా అక్కడికి వచ్చి వీరక్కడ వున్నారాలేదా అని తనిఖీచేస్తూవుంటాడు. అందుకు వీరు అంగీకరించవలెను. ఆనేవుత్తరువును వీరిని వదలిన రోజునే జయిలు నుమ్మంపద్దపోలీసువారు వీరికి అందజేశారు. వీరిప్పుడు అలహాబాదులో ఆనందభవనంలో వున్నారు. అధికారుల వుత్తరువుప్రకారం తాము కౌలూ యెస్టేటులో వుండజాలమనని పిద్దరున్ను యీవాళ అధికారులకు తెలియజేశారు.

శ్రీమతి యిందిరాగారి అస్వస్థత

జవహరలాలుగారి కుమార్తె శ్రీమతి యిందిరాగా రిష్టకు యినుప్లుయంజా జ్వరంతో బాధపడుతున్నారు.

శ్రీమతి విజయలక్ష్మిగారి కుమార్తెలు అమెరికా వెళ్లారు

జవహరలాలుగారి పెద్దకెల్లెలు శ్రీమతి విజయలక్ష్మిగారి కుమార్తెలు కుమారీ చంద్రలేఖ, కుమారీతారాగార్లు విద్యాభ్యాసంనిమిత్తం బొంబాయినుంచి అమెరికాసంయుక్తరాష్ట్రాలకు వెళ్లారని బొంబాయినుంచివార్త వచ్చింది. (ఆ. ప్రె.)

నరిహద్దురాష్ట్రం

మంత్రుల వేర్లు

పెషావరు, మే 23:—

సరిహద్దురాష్ట్రం గవర్నరు కోరికప్రకారము ఆ రాష్ట్రంలో మంత్రివర్గమును యేర్పరుచుటకు ముస్లింలీగు అధ్యక్షుడు సర్దారు అవురంగజేబుఖానుగారు పూనుకొన్నారు. ఈ మంత్రివర్గంలో యితర పార్టీల వారుకూడా చేరుతారు గనుక యిది కేవలం ముస్లింలీగు మంత్రివర్గంగా వుండదు. ఇది మిశ్రమ మంత్రివర్గంగానే వుంటుంది. దీనిలో సర్దారు అవురంగజేబుఖానుగారు ప్రధాన మంత్రిగా వుంటారు. లా ఆర్డరుల శాఖ ప్రధానమంత్రి అధికారంకింద వుంటుంది. సర్దారు అబ్దుర్రబునిష్తగారు ఆర్థికమంత్రిగా వుంటారు. పనిమాంజాను ఖానుగారు విద్యాశాఖ మంత్రిగా వుంటారు. సర్దారు అజిత్ సింగుగారు పబ్లికువర్కు శాఖామంత్రిగా వుంటారు. రాజా అబ్దురు రహమానుగారు సమాచారాలమంత్రిగా వుంటారు. అసెంబ్లీ అధ్యక్ష పదవికి మంత్రివర్గ పక్షంవారు సర్దారు బహదరు ఖానుగారిని అభ్యర్థిగా నిలుపుతారు. అయిదుగురిని పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమిస్తారు. వీరు పయ్యదు జలాలు, మాలిక్ ప్రహామానుకయానీ, సర్దుల్లాఖాను, రాజా మూబెహారుగార్లున్ను మరి ఒకరున్ను పార్లమెంటరీ కార్యదర్శులుగా వుంటారు. అయిదవ కార్యదర్శి పేరున తరువాత ప్రకటిస్తారు. అని మంత్రివర్గం వారికి ఆతిథంగిక్ లైనవారు చెప్పారు.

నెరలు హార్బరులో చెడిన నావల మరమతు

పెరల్ హార్బరు, మే 24:—

పెరలుహార్బరుపై జపానీయులు నాగించిన దాడి ఫలితముగా నష్టమైనట్టియు లేదా చెడినట్టియు 22 యుద్ధనావలలో యిపుడు 17 నావలు మళ్లీ మరమతు చేయబడి సిద్ధమయినవి.

అమెరికను కొత్త విమానవాహకనావ

కాల్డ్వెల్, మే 23:—

లాంగ్లీ అను అమెరికను కొత్త విమానవాహకనావ యిక్కడ శనివారము మొదటి నీటిలో మొదటిప్రయాణము చేసెను.

నాయకులను విడుదలచేయవలసిన ఆవశ్యకత

కమ్యూనిస్టు పార్టి కాంగ్రెసులో ప్రసంగములు

బొంబాయి, మే 23:—

భారతదేశమునందలి కమ్యూనిస్టు పార్టీయొక్క ప్రథమ 'కాంగ్రెసు' నేటి సాయంకాలము కంగర్ మైదానములో ప్రారంభమాయెను. దేశమునందలి అన్నిప్రాంతములనుండియు 800 ప్రతినిధులును చాలమంది కార్మికులును సభకు వచ్చియుండిరి. అక్షరాజ్యములు ఉపద్రవము తొలగించుటకును, స్వాతంత్ర్యసిద్ధికొరకు భారతదేశములో జాతీయప్రభుత్వ యేర్పరుపవలెనని కమ్యూనిస్టుపార్టీవారు కోరుచున్నారు. కాంగ్రెస్-లీగు ఐకమత్యము అత్యంత ప్రధానమైనది. ఇట్టి ఐకమత్యమునకై ఈ పక్షమువారి సర్వప్రయత్నములు గావింతురు. కాంగ్రెస్ నాయకులను చెరసాలలనుండి విడిపించుటకై ఆందోళనచేయుట ఈ పక్షమువారి ప్రధానకర్తవ్యమైయున్నది."

విధ్వంసకార్యములను, అంతఃకలహములకు కారణభూతమగు యితరపనులను చేయరాదని డాంగ్ గారు ప్రజలను హెచ్చరించిరి.

సందేశములు

కెనడా, బ్రిటను, ద. ఆఫ్రికా దేశములయందలి కమ్యూనిస్టు పార్టీలవారు పంపిన సందేశములు సభలో చదువబడెను.

సామ్రాజ్యమువల్ల జపాను పొందుచున్న లాభం

యుద్ధమునకు అక్కరకువచ్చు హీరాళమగు ముడిసరకులు

చంకింగు, మే 23:—

"జపాను తానజయించిన దేశములనుండి శాసనాధికారముచే అపారమగు లాభములను పొందుచున్నది. చైనా, ఇండో-చైనా, తాయిలాండులనుండి ఏటా 25లక్షల బియ్యము, అచ్చగా చైనానుండి 17 లక్షల టన్నుల ఉప్పు, 40 లక్షల టన్నులబొగ్గు 60 లక్షల టన్నుల ఇనుము, హీరాళముగా రబ్బరు పెట్రోలుతగరము వుల్ఫ్రాము జపానుకు పోవుచున్నవి" అని చైనా ప్రచారశాఖాధికారి సాంగ్లీగారు వివరించి చెప్పిరి.

సర్ రాధాకృష్ణను

సర్ రాధాకృష్ణను, కాశీ విశ్వవిద్యాలయము ఉపాధ్యక్షులు వీరోక సంస్కృతి పునరుద్ధరణ సంఘ సభ్యులుగ శ్రీ॥ శ్రీ॥ మహామహోపాధ్యాయ గంగానాథఝా గారిస్థానే గవర్నరుగారు నియమించిరి.

వేజీలు వస్తుగుణప్రకాశిక 1168 వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, వీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగురచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

శరదృతువులో బర్మాపై దండయాత్ర

మొదటిదెబ్బలు హిట్లరుకే

వాషింగ్టను నిర్ణయాలు

వాషింగ్టను, మే 24:—

చర్చిలు-రూజ్వెల్టులకును, బ్రిటిషు అమెరికను సైనిక నాయకులకును జరిగిన సంప్రదింపుల ఫలితముగ తుదకీక్రింది విధమగు యుద్ధ కార్యక్రమము నిర్ణయింపబడినటులు దెలియుచున్నది:— (1) మొదట హిట్లరును కొట్టాలి అనే నిర్ణయం ధృవపరుపబడింది (2) దూరప్రాచ్యంలో ఇదివరకు కంటె మిత్రరాజ్యాలెక్కువ మరుకుగా పోరాటములను సాగిస్తాయి. అయితే, వీరు ఒక దాని తరువాత నొకటిగా పసిఫికు దీవులలోనుంచి శత్రువులను తరిమివేయాలనే కార్యక్రమాన్ని మాత్రమే ప్రస్తుతం అనుసరిస్తారు.

(3) శరదృతువులో ఇండియానుండి బర్మాపై దండయాత్రను సాగించాలి.

జపాను, అపుడే, తగినంతబలసంపత్తి లేక చిక్కుపడుచున్నదని తెలుస్తున్నది. అందులో ముఖ్యంగా విమానాలు లేక చాలా చిక్కుపడుచున్నాడు. చిన్నచిన్న పోరాటాలలో మరికొన్ని వస్తాలకు గురియైన తరువాత జపాను బలమంతా క్రోడీంచి మిత్రరాజ్యాలదే పైచేయి అవుతుంది.

మొదట విమానదాడులు-తరువాత దండయాత్ర

రేపు చర్చిలు రూజ్వెల్టు సంప్రదింపుల ఫలితంగా యుద్ధరంగాలలో ప్రధాన సైనికాధికారి పదవులలో కొన్ని ఆశ్చర్యకరమగు మార్పులు జరుగుతాయని అనుకుంటున్నారు.

మిత్రరాజ్యాలు మొదట ఐరోపా ప్రాంతాలన్నిటిలోనూ భయంకరమగు విమానదాడుల సాగించి శత్రుదేశాలను చీకాకుపరుస్తాయనీ, ఆనుపిమ్మట శత్రువులకు దిగ్భ్రమగల్గించి చిక్కుపరచుటకోసం అనేకప్రదేశాలలో ఒకేసమయాన మిత్రసేనల దింపి దండయాత్రలు సాగింపబడుననీ అనుకుంటున్నారు.

నేడో రేపో ప్రకటన

సోమ, లేక మంగళవారమునకు పూర్వము చర్చిలు-రూజవెల్టు సంప్రదింపుల విషయమై యొట్టి ప్రకటన చేయబడదని తెలియుచున్నది. ఈ ప్రకటన బ్రిటిషు అమెరికను పత్రికా ప్రతినిధుల సభలో జరుగవచ్చుననియు, చాలా దీర్ఘముగా నుండదనియు తెలియుచున్నది.

కష్టములు నెదుర్కొనుటకు సిద్ధముగా నుండుడు

కిటకిట లాడుచున్న బ్రిటిషురాయబార కార్యాలయోద్యోగియుల సభలో చర్చిలుగారు నేడిట్లు చెప్పిరి:—

యుద్ధము దీర్ఘకాలము జరుగదని తలచుటకు కారణము కనబడదు. డన్కిర్కు యుద్ధములో జర్మనీసేనలు గత యుద్ధములో జీనా యందును, ఈ యుద్ధములో ట్యునీసియాయందును పరాజయము గాంచి, చెల్లాచెదరైనట్లు యిప్పుడు గూడ జరుగవచ్చును. కాని హఠాత్తుగా యుద్ధము ఆగిపోవునని తలచుటకు కారణములు లేవు.

అనుకూల పరిస్థితులు

1942 సం॥ జూనుమాసములో చర్చిలు అమెరికావచ్చినది లగాయతు యుద్ధపరిస్థితులలో కలిగిన మార్పు విషయమై ప్రస్తావించుచు, టోబ్రూక్, సింగపూరులలో గొప్ప అపజయములు పొందిన మీదట యిప్పుడు బ్రిటిష్ సేనకు గొప్ప విజయము కలిగెననియు ప్రస్తుతం స్థితిగతులు అనుకూలముగానున్నవనియు, చర్చిలు చెప్పెను. ముందున్న కష్టములు నెదుర్కొనుటకై బ్రిటిషు రాయబారకార్యాలయోద్యోగులు సర్వశక్తుల సిద్ధము కావలెనని చర్చిలుగారు దుర్బోధించిరి.

క్రిస్మసునాటికి యుద్ధం ముగియదు

వాషింగటను, మే 23:—

అమెరికా యుద్ధప్రచారణశాఖా డైరెక్టరు ఎల్మర్ డేవిసుగారు నేడు రేడియోలో ఇట్లు ప్రసంగించి:—

ఇటీవల మనము సాధించిన విజయముల వల్ల చాలామంది అమెరికనులు ఉబ్బితబ్బిబ్బగుచున్నారు. ఇందువల్ల మనము ప్రమత్తులమై హిటరుచే సులభముగా జయింపబడుటకు అవకాశము కలుగును. చాలామంది క్రిస్మసునాటికి యుద్ధం అయిపోతుందని అనుకుంటున్నారు. ఏదో ఒక క్రిస్మసు నాటికి అయిపోతుంది. కాని యీసంవత్సరపు క్రిస్మసునాటికి అయిపోదు.

జపానునే ముందుగా జయించాలి అని సెనెటరు చాండ్లరుగారు వాదస్తున్నారు. ఈ విషయంలో చర్చిలుగారు ఒక కార్యక్రమమును నిర్ణయించియున్నారు. దానిని హేతువాదప్రమాణములతో గత బుధవారం నాడు అమెరికను శాసనసభలో ఉపన్యసించినప్పుడు నిరూపించియున్నారు. జపానును జయించుడం బ్రిటిషువారికికూడా చాలా అవసరం. ఇదంతా చాలా జనధనవ్యయంతో తీవ్రయుద్ధములతో నెరవేరవలసినపని. ట్యునీసియాలో గెల్చినంతమాత్రాన శత్రువును చాలావరకు జయించామని చాలమంది భ్రమపడుతున్నారు. ట్యునీసియా విజయంవల్ల మనకు కొంత ధైర్యం, కొంత ఆశ కలుగుతోంది. గత అయిరోపా సంగ్రామంలో కూడా, 1918 సం॥లో జర్మనులు బాగా దెబ్బతిన్నతర్వాతనే సంధిచేసికొన్నారు. కాన, శత్రువును లొంగదీయుటకు ఇంకా, చాలా పనిజరుగవలసియున్నది.

బంగారు వెండి వాయిదా వ్యాపారం నిషేధం

న్యూఢిల్లీ, మే 24:—

బంగారు, వెండి క్రయ విక్రయాలలో, వాయిదా కంట్రాక్టు వ్యాపారములను ప్రభుత్వమువారు నిషేధించదలచిరని తెలియుచున్నది. (స్వ. వి.)

హిమ్మలరుకు ప్రత్యేక అధికారములు

లండను, మే 23—

మొహ్మద్ ఎడర్ ఆనకట్టలు మిత్రవైమానికుల బాంబులవల్ల భగ్నమగుటవల్ల అచ్చట రూర్ రాష్ట్రములలోను జర్మనీలో ఇతర రాష్ట్రములలోను ప్రజలలో ఆందోళన ఏర్పడినది. ఆ ఆందోళనను అణచివేయుటకుగాను హిట్లరు హెర్ హిమ్మలరుకు ప్రత్యేకాధికారములిచ్చెను అని స్వీడెను నుండి తెలిసినవార్తను రష్యను రేడియో బయటపెట్టింది.

అస్సాం, వంగరాష్ట్రాలపై శత్రువిమానములు

చిట్టగాంగుపై జపాను విమానదాడి

ఫెనీమీదకు వచ్చిన శత్రువిమానాలు తరిమివేయబడెను

ఢిల్లీ, మే 23:—

నిన్న మే 22 తేదీని జపానువారిని 2 బాంబువిమానాలున్ను 11 పోరాటవిమానములున్ను చిట్టగాంగు విమానాశ్రయం మీదకు దాడివిడిచివచ్చెను. మిత్రవిమానాలతో ఆకాశయుద్ధం జరిగెను. చాలావిస్తరించిన ప్రాంతంలో యీ విమానపోరాటం జరిగెను. జపానువారిని 4 బాంబర్లు 3పోరాట విమానములు నాశనంచేయబడెను. మరొక బాంబరువిమానం మరొక పోరాటవిమానం బహుశః నాశనమై యుండవచ్చును. 4 బాంబర్లు 2 పోరాట విమానాలు చెడగొట్టబడెను.

మిత్రవిమానాలలో రెండు పోరాట విమానములు మాత్రం నష్టమైనవి. ఒక వైమానికుడు సురక్షితముగా తిరిగివచ్చెను. రెండవ వైమానికుడు క్షేమముగా ఉన్నట్లు ఊహింపబడుచున్నది.

జపానువిమానాలు చాలా ఎత్తుగా ఎగురుచు బాంబులు వేయుటవల్ల విశేషనష్టం కలుగలేదు. కొలదిగా జనహాని కలిగెను. కొందరు జనులు మరణించిరి.

బర్మాపై మిత్రవిమానదాడి

నిన్న మిత్రవిమానాలు ఆరకానులోని కటీక్షిల్లాలోని జపానుసైనికులమీదను అచటి రైలుయింజనులమీదను మరఫిరంగులను కాల్చెను. చాందీవునదిలో ఒక మోటారు లాంచి పాడుచేయబడెను. బూతెడాంగుకు వాయవ్యంగానున్న శత్రుస్థావరములమీద మిత్రవిమానాలు చాలా క్రిందుగా ఎగురుచు మరఫిరంగులను కాల్చెను. మిత్రవిమానాలన్నియు భద్రంగా తిరిగివచ్చెను.

ఆరకానురంగంలో గస్తీసైనికులు చురుకుగా పనిచేయుచున్నారు.

ఫెనీమీదకు వచ్చిన జపానువిమానాలు

కలకత్తా, మే 22:—

ఫెనీఫ్రాంతంమీదకు (అస్సాం) సుమారు 24 జపానువిమానములు కొన్ని పోరాట విమానాలతో వచ్చెను. జపానువారు చాలా పెద్ద రకపు బాంబు విమానాన్ని యీ విమానదాడిలో ఉపయోగించుచు ఈ సంవత్సరారంభంలో కలకత్తామీదకు దాడి జరిపినప్పుడు జపానువా రుపయోగించిన బాంబు విమానములను నమోనా కొద్దికామార్పు చేయబడి యీ కొత్తరకపు పెద్ద బాంబులవిమానం తయారుచేయబడింది బర్మా సరిహద్దులవద్ద యిటువంటి పెద్దరకపుబాంబు విమానమును ప్రయోగించుట కిదియే మొదటి పర్యాయము.

శత్రువిమానాలు 25 వేల అడుగుల ఎత్తున ఎగురుచూవచ్చెను. కాని మిత్రమండలి యొక్క "చర్చిలు" విమానదళము ఇంకా అంతకంటె ఎత్తుగా ఎగురుచు ఆ శత్రువిమానాలపై ఫిరంగులను కాల్చెను. ఈ ఫిరంగిగుండ్లవర్షంవల్ల కొలది నిమిషముల పోరాటంలో 3 శత్రు బాంబరువిమానాలు నేలగూలెను. మరొక రెండుబాంబులవిమానాలు కూడా క్రింద పడగొట్టబడియుండవచ్చును. ఒక జపాను పోరాటవిమానమున్ను 7 బాంబరు విమానాలున్ను బాగా చెడిపోయినవి. వీనిలో ఎన్ని తిరిగి విమానాశ్రయానికి చేరగల్గెనో సందేహాస్పదము. ఇంగ్లండునుండియు బ్రిటిషు అధినివేశరాజ్యముల నుండియు వచ్చిన వైమానికులు యీ విమానపోరాటంలో పాల్గొనియుండిరి. ఈ మిత్రవిమానాలకు చర్చిలు విమానదళమని పేరు. ఈవిమానదళమునకు బ్రిటిషుప్రధానియగు చర్చిలుగారు గౌరవార్థ విమాన దళాధిపతిగా ఏర్పడియున్నారు. ఈవిమానదళములోని వైమానికులందరూ యువకులు. ఈ విమానదళము యెడల చర్చిలుగారికి అభిమానం మెండు. యూరోపులోను బర్మాలోను యీవిమానదళానికి మంచి అనుభవం కలదు. వైమానికులు యువకులైనను చాలా అనుభవం కలవారు.

బంగళాఖాతంలో 6 జపానుమోటారు లాంచీలు ముంచబడెను

కలకత్తా, మే 22:—

బంగాళాఖాతంలో రామ్రీ లంకకద్దజపానువారివి 6 మోటారు లాంచీలు కొత్తివి తిరుగుచుండెను. కోస్తాపహారా తిరిగేటటువంటి మిత్రవిమానాలు వానిపై ఫిరంగులను కాల్చి వానినన్నింటిని రూపుమాపెను.

జర్మనీపై బ్రిటిషు విమానదాడి

లండను, మే 23:—

ఇంగ్లీషు చానెలు సముద్రంలో కొన్ని శత్రునావలు కన్పించెను. ఒక సస్లయినావకున్ను ఫిరంగులుగల ఒక టెస్టనావకున్ను బ్రిటిషు విమానాల బాంబుల దెబ్బలు తగిలెను.

స్వాన్సీకిన్నీ హెర్మ్సుకున్ను మధ్య 4 నావలు కన్పించెను. పై చెప్పిన రెండు నావలే గాక మరొక నావకు కూడా బాంబుల దెబ్బతగిలెను.

ఫ్రాన్సు ఉత్తరభాగముమీదకు నేడు బ్రిటిషు విమానాలు వెళ్లి బాంబులు వేసెను.

స్టాలిన్ వాస్తవికదృష్టి : మిత్రరాజ్యాల సంతసం

అంతర్జాతీయ కమ్యూనిస్టుసంఘం రద్దు :

వివిధదేశాల అభిప్రాయాలు

వాషింగుటను, మే 23:—

రష్యా అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ అస్తమయాన్నిగూర్చి వైట్‌హౌస్, స్టేటు డిపార్టుమెంటు ఇవాళరాత్రి అభిప్రాయమేమీ వెలిబుచ్చలేదు. అయితే ఇది సంయుక్తరాష్ట్రాల యెడ విశ్వాసాన్ని స్నేహాన్ని జెల్లడించే కార్యంగా అనుకుంటున్నారు. రష్యా యుద్ధానంతర కార్యక్రమంలో అమెరికాకు గల అనుమానాల నివృత్తికీ, మిత్రరాజ్యాల సన్నిహిత చర్యలకు ఇది తోడ్పడుతుంది. రష్యా సైనికవిజయాలను ప్రశంసించటానికి గూడా ఈ శంకలు కొంతవరకు అడ్డువచ్చినవి.

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్

"అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ అస్తమయ ప్రాధాన్యాన్ని అతిశయోక్తి అని చెప్పటం కష్టం. ఈ విషయం ఇంతవరకూ గూడా రష్యాకు, ఇతర ప్రపంచకానికి తగవుగానే ఉండినది. తేలిగ్గా త్రోసివేయదగిందికాదు. ఈచర్య ఎప్పుడూ, శాంతిరోజుల్లోగూడా మిత్రరాజ్యాల ఐకమత్యానికి తోడ్పడగలదు. రాజకీయరంగంలో మిత్రరాజ్యాలందువల్ల ఒక గొప్పవిజయాన్ని సాధించినవి.

మిగిలిన పత్రికలు అమెరికా రష్యాలకు సన్నిహితసంబంధానికిది దారితీయునని ప్రకటించినవి.

న్యూయార్కు టైమ్సు

యుద్ధవ్యూహాన్ని రాజకీయవ్యవహారాలనూ సమన్వయపద్ధతులపై నడపటానికి స్టాలినకు తమను కలియవలసిందిగ చర్చిలుచేసిన విజ్ఞప్తికి ఈ సంఘటన తోడ్పడినట్లయింది

బ్రిటిషు లేబరు అభిప్రాయం

కార్మిక సంఘాల సభ్యుడు టాం ఓబ్రిన్ గారు శనివారం హెండన్‌లో మాట్లాడుతూ సత్యమైనదైతే బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీని ఇంతటితో అంత మొందించాలనీ బ్రిటిషు కార్మికోద్యమము ఎట్టిఆపదలోకూడా రష్యాకు చాలా మద్దతు నిచ్చిందనీ బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీవారి పద్ధతులను కార్మిక పక్షం వారేమాత్రం సహించరనీ ఆయన చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీయెడ వైఖరి

బ్లాక్‌పూలులో సభలు చేసుకుంటూన్న కార్మిక నాయకుల ప్రకటనవల్ల బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ ఎడ తమవైఖరి ఎంతమాత్రం మారవలసిన అవసరం లేదన్నారు.

ఇతర దేశాల్లోని కమ్యూనిస్టుపార్టీలను ఏమాత్రం సంప్రదించకుండా రష్యాస్వయం చేసేందంటే అవి వట్టిబూటకపుబొమ్మలే నని తేలిపోతుందని ఒక కార్మికనాయకుడు చెప్పాడు.

శ్రీ పి. సి. జోషీ ప్రకటన

బొంబయి, మే 23:—

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పి.సి. జోషీగారిల్లా ప్రకటిస్తున్నారు.

రష్యా నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టుపార్టీవారు పూర్తిగా బలపరుస్తున్నారు ఇంతేటితో వ్యతిరేక ప్రచారవాదుల నోళ్ళు కట్టుపడగలవు. ఫాసిస్టు ఉపద్రవాన్ని ఎదుర్కొనటానికి ప్రపంచ కార్మికులంతా ఏకంకావాలి. అకలంక దేశభక్తి త్యాగం, ఇందుకు అవసరం. ఇందువల్ల మిత్రరాజ్యాలకు అత్యంత సన్నిహిత సహకారములకు దారి ఏర్పడగలదు. ప్రపంచప్రజలందరి దాస్యవిముక్తి దారిఏర్పడింది. ప్రజలచేతనాస్వాధీనస్థాపనం ఇదివరకుకన్న ఇప్పుడు ఎక్కువ పునాది ఏర్పడింది.

బెంగాలులో పాకిస్థానుసభలు

క్రొత్తమంత్రివర్గమునకు హిందూసభవారి హెచ్చరిక

కలకత్తా, మే 23:—

శత్రువు దండయాత్ర గావించెదరను భయమేర్పడియున్నసమయమున మంత్రివర్గమువారు పాకిస్థానుసభల నేర్పాటుచేయుచుండుటవల్ల కలుగు అనర్థములకు క్రొత్త మంత్రివర్గమువారు బాధ్యతవహింపవలసి వచ్చునని హెచ్చరించుచు నేటిరాత్రి రాష్ట్రీయ హిందూసభ కార్యవర్గమువారు తీర్మానము గావించిరి. సభకు డాక్టరు శ్యామప్రసాదముఖర్జీగారధ్యక్షత వహించిరి.

ఆహార సమస్య

బెంగాలు నందలి ఆహార సమస్య విషయమై సభవారు చాలా తీర్మానములు గావించిరి.

ఇండియా ప్రభుత్వమువారు సప్లయి చేయుటకువాగ్దానము గావించిన 5,50,000 టన్నుల బియ్యమును తెప్పించుటకు, వెంటనే యేర్పాట్లు చేయవలెనని సభవారు కోరిరి. ఆదనముగా నున్న బియ్యములో విశేషభాగమును కొనుటకు ఆసాము, ఒరిస్సా రాష్ట్రీయప్రభుత్వములు గావించిన నిర్ణయములను సభవారు ప్రభుత్వమువారిగమనమునకు తెచ్చి, క్రొత్త పరిస్థితుల నెట్లెదుర్కొనవలచిరో బెంగాలు ప్రభుత్వమువారు తెలుపవలెనని కోరిరి.

కలకత్తాలో కంట్రోలు దుకాణములు పౌరులకును, ముఖ్యముగా నీదలకును ఉపకరించుటలేదని సభవారు తెలుపుచు, జిల్లాలయందు తగిన ప్రదేశములలో కంట్రోలు దుకాణముల నేర్పరుపవలెనని కోరిరి.

మిడ్నాపూరు మున్నగు ప్రాంతములలో కరువుపరిస్థితు లేర్పడినట్లు ప్రకటించి, ఆ ప్రాంతములయందలి ప్రజల సహాయమునకై ఫామిన్ కోడ్డు ననుసరించి పనులు ప్రారంభింపవలెనని సభవారు కోరిరి.

హిందూమహమ్మదీయ సఖ్యత

పత్రికాప్రతినిధులతో మూర్షిదాబాదు నవాబు చర్చ

కలకత్తా, మే 23:—

'హిందూముస్లిమ్ యూనిటీ అసోసియేషను అధ్యక్షుడైన మూర్షిదాబాదు నవాబ్ బహద్దూర్ గారు నేటిమధ్యాహ్నము తన భవనములో కలకత్తా పత్రికాప్రతినిధులను కలిసికొని, సదరు సంఘము యొక్క ఉద్దేశ్యములను, హిందువులకును మహమ్మదీయులకును సఖ్యత కలుగజేయుటకు సంఘమువా రవలంబింపవలసిన మార్గములను గూర్చి చర్చించిరి. రెండు మతముల వారికిని సఖ్యత కలుగచేయుటకు పత్రికల వారు తోడ్పడవలెననియు, మత వైమనస్యమును కలుగజేయు వార్తలను పత్రికలలో ప్రచురింప రాదనియు ఆయన కోరెను.

ఇంగ్లాండుపై జర్మను విమానదాడి

లండను, మే 23:—

నేడు ఆదివారం జర్మను విమానాలు ఇంగ్లాండు ఆగ్నేయ కోస్తాలోని ఒకపట్టణం మీద బాంబులు వేసి వెంటనే పారిపోయెను. రెండు హాస్టల్సు, 8 పబ్లిక్ భవనములు, షాపులు, ఇండ్లు కూలిపడిపోయెను. కొలది జనహాని కలిగెను.

ఇంగ్లాండు దక్షిణ ప్రాంతంలోని ఒక కోస్తా పట్టణంమీదకూడా బాంబులు వేయబడెను.

దక్షిణ కోస్తామీద జరిగిన విమానదాడిలో 3 జర్మనువిమానాలు పడగొట్టబడెను.

జిబ్బుగా నుండకుడు!

దృఢముగాను, చలాకీగాను ఉండుడు

• మీరు కృశించిపోయినప్పుడు, మీరు చేయదల్చుకొన్న కార్యములను చేయుకేరు. అప్పుడే మీరు వాటర్‌బరీస్ కాంపౌండును పుచ్చుకొనవలసినది. వాటర్‌బరీస్ ఔషధమును బలపరచే పదార్థములను చేరుస్తుంది...రక్తమును వృద్ధి చేయు లివర్, మూలు పారములు. అది కృశించిపోయిన వైశ్యములు, చిన్నచిన్న కబ్బులు మొదలయిన వాటినుండి కాపాడును. ఒక వాటర్‌బరీస్ కాంపౌండు సీసాను తెప్పించి నేటినుండే సేవించుట ప్రారంభింపుము.

వాటర్‌బరీస్ కాంపౌండు

మిమ్ముల నారోగ్యవంతముగా నుంచును



590

అంట్లు, విత్తనములు

మే, జూన్ మాసములలో నేయు
[illegible] 30 [illegible] రు. 4-8-0 [illegible]
[illegible]

పుస్తకములు

ఇప్పుడే వెలువడింది!
స్వర్ణలతా గ్రంథమాల నాల్గవ ప్రచురణగా
"నలంగారి" "జయదేవ" వెల 0-8 0
[illegible] పంపబడును.
ప్రతులకు:—స్వర్ణలతా గ్రంథమాల, కాకినాడ.

కావలెను

"తెలుగు ప్రధానభాషగా గల మా పాఠశాలలో ఇంగ్లీషు, గణితము, చరిత్ర, భూగోళము, గృహ నిర్వహణము బోధించుటకై బి. ఏ., ఇంటర్మీడియేటు, మెట్రికు ప్యాసైన హైందవ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు కావలసియున్నారు. కనుక, వయసు, యోగ్యతలు, అనుభవము, కావలసిన జీతము తెలపుచు దరఖాస్తులు పంపుకొనవలెను. కార్యదర్శి, బాలికల ఉన్నత పాఠశాల, నారాయణగూడెము, హైదరాబాదు, (డకన్.)"

వేలం నోటీసు

రేవిడి రాణా ఆనందపురం, గొట్టు పల్లి, పొట్నూరు, గందిసుండాం గ్రామములలోని సుమారు యు 112-00 ల బంజరులోని సానుహక్కు మెట్టుసానుకు రేవిడి గ్రామంలో 2-6-43 తేదిని వేలం వేయబడును. కావలయు తహసీలుకు యెస్టేటు కలెక్టరువారికి వ్రాయవలెను.
(సం.) కె. ఎన్. అనంతరామన్,
యెస్టేటుకలెక్టరు, విజయనగరం.

అడవి ఫలసాయముల వేలము

శ్రీ విజయనగరం యెస్టేటు శృంగవరపుకోట రేంజి తాలూకు చిల్లర ఫలసాయములు (కరక్కాయలు, ముషిడి పిక్కలు, అడ్డాసులు, తేనె, మయినము, చర్మములు, కాయలు, ఏరి తీసుకొనుట కున్న, చింతపండుపైని సీనియరేజీపన్ను వసూలు చేసుకొనుటకున్న హక్కు) సున్న 1353 ఫసలీకి, విజయనగరం యెస్టేటు కలక్టరు వారివల్ల 4-6-1943 తేదీని మధ్యాహ్నం 3 గంటలకు శృంగవరపు కోటవద్ద వున్న బొడ్డవార ఫారెస్టు బంగళావద్ద వేలం వేయబడును. కావలసినవారు రు 500/-లు ధరావత్తు కట్టి వేలంలో పాడుకోవచ్చును. యితర వివరములు విజయనగరం ఫారెస్టు సూపరింటెండెంటువారి ఆఫీసులో తెలుసుకోవచ్చును.
(సం) కే. ఎన్. అనంతరామన్,
యెస్టేటు కలెక్టరు, విజయనగరం. 17-5-43

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గన్సు, రాజమండ్రి.
ప్రకటన
ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.
ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

ఉచితము

డిజైను, కళాకాంతులలో స్వచ్ఛమైన బంగారానికి తీసిపోనటువంటి, మాన్యుగోల్డు ఆభరణాలను నిరాటంకసమయంలో అత్యుత్తరోజుకు రూ. 10 లు సంపాదించుకొనండి.
పరిశ్రాంతి ఫ్యామిలీ నగలు నాలుగుసరల శాంపిలు పెట్టుకు, బోస్టేజీ, ప్యాకింగులకు రు 0-11-0 ల స్టాంపులు పంపువారికి సప్లయి చేయబడును. ఏజన్సీవరసులు, క్యాటలాగు ఉచితము. F-1(2-2ర)
FEDERAL INDUSTRIES,
(A. P.) P. B. 330, Lahore.

నిడదవోలు పాఠకులకు మనవి

నిడదవోలు మరియు పరిసరగ్రామములలో మా ఆంధ్రపత్రిక, సచిత్రవారపత్రిక, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ తాడిమేటి బోయిన పాపారావుగారి స్థానికి, శ్రీ [illegible] కేశవరావుగారిని 21-5-43 నుండి మాన్యుస్ పంపుకొనుటకు నియమించినాము.
మేనేజరు, ఆంధ్రపత్రిక.

గంటలపంచాంగం

స్వభాను నం॥ వైశాఖ బ॥ షష్ఠి
1943 నం॥ మే 25 మంగళవారం
మం॥ మ 3-3 శ్ర మ 4-55 వర్జ్యం రా 8-41 ల 10-11 కు.
బు॥ సప్తమి మే 26 బుధవారం
బు॥ స ఉ 12-40 ధని మ 3-21 వర్జ్యం రా 10-8 ల 11-38 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ వైశాఖ బ॥ పంచమి
సోమవారము

ప్రభుత్వానికి సవాలు

"గాంధిమహాత్మునికి గాని, వారి అనుచరులకు గాని ప్రత్యేకసౌకర్యాలను మేము కోరటం లేదు. వారిని కరుణించవలెనని అర్థించడం లేదు. దయదలచవలసిన దని ప్రార్థించటం లేదు. కేవలం న్యాయం జరుపవలెననే కోరుతున్నాం. అంతకంటెను అణుమాత్రమైనా ఎక్కువ మేము కోరటం లేదు. తక్కువ మేము అంగీకరించడం లేదు." సర్ తేజ బహాదరు సప్రూ, జయకరుగార్లును ఇతరనాయకులును నిన్న గావించిన సంయుక్తప్రకటనయందలి వైవాక్యముల గాంచినయెడల, ఏవిధమగు విచారణయు లేకుండ ప్రజానాయకులను కారాగారములలో బంధించియుంచుట, పరమ వినయవర్తనులును, అతివాద దూరులును అగు మితవాద శిఖామణులయందు గూడ యెట్టి రోషాగ్రహముల వ్యాపింప చేయుచున్నదో తెలియవచ్చును. గాంధిమహాత్ముని, కాంగ్రెసు నాయకులను నిర్బంధమునం దుంచి పదిమాసములు గావచ్చుచున్నది. వారు విజముగ నేదేని నేరము లొనర్చిరని బ్రిటిషు ప్రభుత్వమునకు సాక్ష్యమున్నయెడల, దానిని విప్పాటికి మగు విచారణసంఘము యెదుటనుంచి ఇదివరకే బహిరంగముగ విచారణ జరిపించుటకు సంశయించియుండరాదు. గాంధిమహాత్ముడు రాజప్రతినిధికి వ్రాసిన జాబు నం దట్టి విచారణను కోరియుండెను. కాని ప్రభుత్వమువా రింతవర కట్టి విచారణ సంఘమును నియమించక పోవుటవలన—వారివద్ద నేవిధమగు సాక్ష్యము లేదనియే ప్రపంచమంతయు గూడ భావించవలసియున్నది. అట్టివో - భారత దేశమునకు స్వాతంత్ర్యమును గోరుచుండుబయే వీరొనర్చిన మహా నేరమనియు, ఈ దేశమున స్వాతంత్ర్యాందోళనను అణచివేయుటకుగాను, అకారణముగ నీ నాయకులను నిర్బంధించియుంచి రనియు ప్రపంచము భావించవలసియున్నది.

గాంధిమహాత్ముడును కాంగ్రెసు నాయకులును జపాను అభిమానులని ఎమెరీమంత్రియు, బ్రిటిషుప్రభుత్వమును గావించుచున్న ఆరోపణలలో ముఖ్యమైనది. కాంగ్రెసుపై నిందను విశ్వసింపజేయుటకు బ్రిటిషు ప్రభుత్వము అమెరికాయందును, చైనా మొదలగు మిత్రదేశములయందును ప్రచారముకొరకు అపారమగు సొమ్మును వెచ్చించుచున్నది. కాని, ఆ దేశములలో వీరి మాత్రమే యాత్రమును పారలేదు. బ్రిటిషు ప్రభుత్వము ఈ ప్రచారమును సాగించిన సమ్మటనే చాంగ్ కై షేక్ సతీమణి అమెరికాయందు పలు ప్రదేశములలో ఉపన్యసించుచు జనహృదయాలను నేత్రాలను వదలిపెట్టవలె నియు, కాంగ్రెసుతో సమాధానము కుదుర్చుకొని రాజ్యాంగప్రతిష్టంభనను తొలగింపవలెననియు హెచ్చరించుచుండెను. వెండెల్ విల్కీ మొదలగు అమెరికను నాయకులు గూడ ఇట్టి ధోరణియందే బ్రిటను హెచ్చరించుచుండిరి. చైనీయులకంటెను అమెరికనులకంటెను జపాను పరాజయమును అధికముగ కోరువా రుండరు. కాంగ్రెసునాయకులు జపాను అభిమాను లను ఆరోపణయం దేమాత్రముగాని సత్యమున్నదని దోచునో వారిటుల గోరియుందురా? ఆ యారోపణ వట్టి సాకుమాత్రమే నని మిత్రరాజ్యములకు గూడ బాగుగ దెలిసివచ్చెననుట కింత కంటే ప్రబలమగు సాక్ష్యము గావలెనా?

కనుక, బ్రిటిషు ప్రభుత్వమునకింక ను ఏ మాత్రమైన వివేకమున్నచో, గాంధి మహాత్ముని, కాంగ్రెసు నాయకులను విడుదల చేసి వెంటనే నారితోసమాధానము కుదుర్చుకొనుటకు ప్రయత్నింపవలెను. ఉత్తరాఫ్రికా విజయముచే, భారతదేశమునకు శత్రుభయము తీరియున్న ప్రస్తుత స్థితికంటె ఇట్టి సమాధానమున కనుకూల మగు సమయముండదు. సంగ్రామమింతలో ముగియ దనియు, మరికొన్ని వత్సరములు బట్టు ననియు, చర్చిలుప్రధానియే నిన్న వెల్లడించెను. బ్రిటిషు ప్రభుత్వ మంతకాలమీ నాయకుల నిర్బంధమునం దేయుంచెదరా? బ్రిటిషు నాయకులు విజయగర్వాంధకారమునకు గురియై, అట్టి పద్ధతినే వచ్చయించుకొనినయెడల - భారత ప్రజాబాహుళ్యమున వ్యాపించు నిరాశ, రోషము, ఎట్టి విషమపరిస్థితులకు త్రోవదీయునో యూహించుకొనవలెను. అందుచే, బ్రిటను స్వప్రయోజనమును గమనించి యైనను, మహాత్ముని ఇతరనాయకులను వెంటనే విడుదల చేయవలెను. లేనిచో వారిపై గావింపబడిన ఆరోపణలను విచారణకు పెట్టవలెను. బ్రిటిషు ప్రభుత్వము సపూర్వప్రభృతులు గావించుచున్న ఈ సవాలును అంగీకరించునా?

కమ్యూనిజానికి స్వస్తి

మూడవ అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘమును రద్దు చేయుచు మాస్కోనుండి గావింపబడిన ప్రకటన బ్రిటను అమెరికాలకును, ఇతర ధనస్వామ్య దేశములకును సంతసమును గల్గించును. లెనిన్ ప్రభృతులు నెలకొల్పిన కమ్యూనిస్టు సిద్ధాంతములకు అంతర్జాతీయ తప్రధాన లక్షణములలో నొకటి. "ప్రపంచమునందలి కార్మికకర్షకులందరును ఏకము కావలెన"ని వారి విజయనినాదము. ప్రతిదేశమునందునుగూడ కమ్యూనిజమును వ్యాపింప జేసి, ఆయాదేశములలో కమ్యూనిస్టు ప్రభుత్వముల నెలకొల్పుట వీరి లక్ష్యము. ఇందుకుగాను, 1919 సంవత్సరమున నీఅంతర్జాతీయసంస్థ రష్యనునాయకులచే నెలకొల్పబడెను. మరికొన్ని ఇతర దేశములయందుగూడ కమ్యూనిస్టు ప్రభుత్వములున్నచే దప్ప, ఒక్క రష్యాయందు కమ్యూనిస్టు ప్రభుత్వము సుస్థిరముగ నిలచుట అసాధ్యమను కారణముచే గూడ సోవియటు కమ్యూనిస్టు నాయకులు, ఈ అంతర్జాతీయ సంస్థను ప్రోత్సహించుచుండిరి. తమ దేశములయందు కమ్యూనిస్టు విప్లవములు దెచ్చిపెట్టుటకు ప్రయత్నించుచున్న ఈసంస్థ, అమెరికా బ్రిటనులకును, ధనస్వామ్య దేశములకును కంటకముగ నుండుట సహజము. రష్యాపై మిత్రరాజ్యములలో ప్రతికూలప్రచారమున కీసంస్థను నాజీనాయకులు బాగుగ నుపయోగించుకొనుచుండిరి.

రష్యాయుద్ధం

పరిస్థితులలో మార్పేమీ లేదు

మాస్కో, మే 23:—
రష్యాలో యుద్ధ మింకను చప్పగానే యున్నది. జర్మను విమానములు మాత్రము విశేషముగా నాశనమగుచున్నవి. కుర్స్కు మీద బాంబులు వేయుటకు వచ్చిన జర్మను విమానములలో, కూలిన వాటి సంఖ్య 65 కాని 44 కాదు.

గత ప్రపంచయుద్ధమునకు ఇప్పటి యుద్ధమునకు భేదము

చాలా సేపటి క్రితము ప్రకారము గత ప్రపంచ యుద్ధములో కన్నను ప్రస్తుతయుద్ధములో తీవ్రముగా గాయపడిన రష్యను సైనికుల సంఖ్య ఎక్కువ నియు గాయములు నెమ్మదించి తిరిగి యుద్ధమునకు పోవు రష్యనుసైనికుల సంఖ్యకూడ ఎక్కువే ననియు ఆరోగ్యశాఖాధికారియగు మిటరేవు గారు ప్రకటించిరి. గాయపడినవారిలో నూటికి 1.1 మందిమాత్రమే మరణించిరి. నూటికి 73 మంది తిరిగి యుద్ధమునకు పోవుటకు పనికివచ్చిరి.

యూక్రేనురంగం

యూక్రేనులో లిసిచాన్స్కు ప్రదేశమున సోవియటుసేనలు జర్మనులపై ఘోరముగుండ్లను ఎక్కువగా ప్రయోగించెను. రాష్టావుకు పడమరను దూరమునుండి ఘోరములకాల్పులుతప్ప వేరే విశేషమేమీలేదు. లిసిచాన్స్కు ప్రదేశమున, పోయిన స్థలములను రాబట్టుకొనుటకు శత్రువుచేసిన ప్రయత్నము లన్నియు వ్యర్థమైనవని సోవియటు ప్రకటన తెలుపుచున్నది. జర్మనువిమానములు ఇక్కడ చిత్తడిజల్లుగా బాంబులు కురిపించినను సోవియటుసేన కొంచెమైన చలనముపొందలేదు. జర్మనువిమానములలో అనేకము నష్టమయ్యెను. విడువకుండ గుండ్లుప్రేల్చుచున్న తమ ఫిరంగులు మరుగునుండ్రమముగా శత్రుకాల్బలము ముందుకువచ్చెను. కాని రష్యను కాల్బలము ఎదురుతిరుగగానే పిక్కబలము చూపెను. కొన్ని శత్రు ఫిరంగులు ధ్వంస మయ్యెను.

ఇతర రంగములు

మాస్కోరంగమున రష్యను లొక గ్రామమును ఆక్రమించిరి. 400 మంది జర్మను సైనికులను సైనికాధికారులను తేకటార్చిరి.

స్మాలెన్స్కు రంగమున జర్మను సైనికులను కొనిపోవుచున్న ఒక రైలును రష్యనుగోల్లాదళము పడగొట్టెను.

లెనిన్‌గ్రాడు రంగమున ఒక సోవియటు దళము ముండ్లతీగెలను త్రెంచుకొని వచ్చి 200 మంది జర్మనులను చంపి తిన్నగా నెడలిపోయెను.

వారములో జర్మను విమాన నష్టము

మే 22 వ తేదీతో ముగిసిన వారములో 313 జర్మను విమానములు కూల్చబడినవి. రష్యనులు 61 విమానములు మాత్రమే నష్టపడిరి.

స్టాలిను ప్రధాని, ప్రస్తుత మీ అంతర్జాతీయసంస్థను రద్దుచేసి, విదేశములలో విప్లవప్రచారమును నిలపివేయుటకు నిశ్చయించుటవలన, అమెరికా బ్రిటనులతో గల విభేదకారణ మొకటి తొలగిపోవును. కాని దానితోబాటు, కమ్యూనిజమునకు ప్రాణమని చెప్పదగు అంతర్జాతీయ సౌభ్రాతృత్వ సిద్ధాంతము గూడ వారి దృష్టిపథము నుండి అదృశ్య మగును. దాని స్థానమున ప్రపంచ సంగ్రామ కారణములలో నొకటి యని కమ్యూనిస్టులచే నింతవరకు ఖండింపబడుచున్న "సంకుచిత జాతీయ భావము" ప్రవేశించును. బ్రిటను-అమెరికాల స్నేహమును సంపాదించి, ఫాసిస్టు విపద్రవమును తప్పించుకొనుటకు దప్ప—మాస్కో ప్రకటనయం దిట్టి మార్పున కెట్టి కారణమును కనుపింపదు. కాని ప్రస్తుత కష్ట సమయములలో గావింపబడిన ఈ ప్రచార విసర్జన, యెంతవరకు నిలచును? అమెరికా-బ్రిటనులు దీనినెంతవరకు విశ్వసించును. అమెరికా, ఇంతటితో సంతృప్తిపడునా, లేక రష్యా-జపానుపై గూడ యుద్ధము ప్రకటించి, పూర్తిగ మిత్రరాజ్యములతో చేరవలెనని గోరును? అను విషయము లింకను తేలవలసియున్నది. అట్లుగాని స్టాలిను "వ్రతము చెడినను ఫలము దక్కినదా"ని సంతసించుటకు వీలులేదు.

ఐరోపాఖండ దండయాత్ర

మధ్యధరాసముద్ర దీవులపై దండయాత్రలు

లండను, మే 22:—
వాషింగటను నగరంలోని రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడ: జర్మనీమీదను జర్మనీచే ఆక్రమింపబడిన యూరోపియను రాజ్యంమీదను ప్రస్తుతం విమానదాడులు తీవ్రంగా జరుపబడును. మధ్యధరాసముద్రంలో అక్షరాజ్యాలవశమందున్న దీవులమీదకు దండయాత్రలు సాగింపబడును. ప్రస్తుతం వెంటనే అయిరోపాఖండంమీదకు మిత్రమండలి సాగింపనున్న దండయాత్ర ఇదియే.

నార్వే ఉత్తరభాగంలో కూడా మిత్రసేనలు ఈ సమయంలోనే దింపబడవచ్చును. నార్వేలో మిత్రసేనలు దిగితే రష్యాకు మిత్రమండలి అచటినుండి సప్లయిలను అందజేయగలదు. మెట్టమార్గం ఏర్పడగలదు. ఈ ప్రాంతంలో హిట్లరుకు 8 డివిజనుల సేన మాత్రమే కలదు. కనుక బ్రిటిషు సేనలు ట్రాండ్‌హీమ్‌కు ఎగువగా నార్వేలో దిగితే హిట్లరు సమర్థంగా ఎదిరించిపోరాడజాలడు.

అమెరికా ప్రభుత్వం వివిధయుద్ధరంగాలకు పంపిన మెట్టసేనలోను, నౌకాదళంలోను, విమానదళంలోను అత్యధికభాగం పసిఫిక్కు వైపుప్రాంతంలోనే చేర్చబడియున్నదని రూజువెల్టుగారు చెప్పియుండిరి. జపానును జయించడానికి బ్రిటిషుబలాన్ని యావత్తు అమెరికాతో కలిసి ప్రయోగించుటకు సిద్ధంగా ఉన్నదని చర్చిలుగారు వాగ్దానంచేసిరి. చర్చిలుగారి వాగ్దానమునకు అనుకూలంగానే అమెరికాబలం పసిఫికులో ఎక్కువగా చేర్చబడియున్నది.

జపానును బాగా ఫీడించుటకు చైనాకు సహాయం ఎక్కువగా చెయ్యాలి. అందుకొరకై బర్మా చైనారోడ్డును తెరవవలసియున్నది. వస్తాలు తగ్గగానే బర్మాలోనికి దండయాత్రసాగించాలి అనే విషయం నిర్ధారణ అవుతున్నది.

స్టాలినుపై రూజువెల్టుగారి ఉత్తరమును వీసికొనివెళ్లిన డేవిస్‌గారు తిరిగి జవాబు తీసికొని రావలసియున్నది. జవాబుకొరకై నిరీక్షింపబడుచున్నది.

రష్యాలో విమానాశ్రయములు అమెరికావి ని యోగార్థం గా స్థించబడ లేనని రష్యాను రూజువెల్టు అడిగినాడనే విషయం కేవలం ఊహాగానమేగాని మరొకటి కాదు.

ప్రస్తుతం చైనా కోస్తానుండి అమెరికను విమానాలు బయలుదేరి జపానుపై బాంబులు వేయడం అసాధ్యం.

దండయాత్రకంటే మిత్రమండలి నాయకుల సమావేశం ప్రధాన విషయం

మిత్రమండలి సేనలు ఇకముందు ఎటువైపు తమబలాన్ని కేంద్రీకరించి దెబ్బకొట్టగలవనే విషయం ముఖ్యంగా కన్పించడం లేదు. మిత్రరాజ్యాల ముఖ్య నాయకులను (1) రూజువెల్టు, (2) చర్చిలు, (3) స్టాలిను (4) చంకైషేకు యీ నలుగురు ఎక్కడ సమావేశమవుతారనే విషయం ప్రధానసమస్యగా ఉంది. ఈ సమావేశం త్వరలోనే జరుగునని అంటున్నారు.

చంకైషేకు సతి అమెరికానుంచి చైనాకు తిరిగిరావాలి. ఆమె చైనాకు వస్తేనేగాని చంకైషేకు చైనానుంచి బయలుదేరి యీసమావేశమునకు పోజాలడు. చర్చిలుగారు ఇంగ్లాండుకు తిరిగి వచ్చి రూజువెల్టుతో మాట్లాడిన విషయాలు తమ సహచర మంత్రులకు నివేదించాలి. స్టాలినువద్దకు వెళ్లిన డేవిసుగారు జవాబు తీసికొని అమెరికాకు రావాలి. అమెరికాలోని రాజకీయకక్షలోలం కొంత శాంతించాలి. ఇన్ని అయిన తర్వాతనే ఆ నలుగురు నాయకుల సమావేశం జరుగునుందని ఒక ప్రముఖుడు అన్నాడు.

ట్యునీసియా విజయంవల్ల రష్యాకు సహాయము

లండను, మే 23:—
ట్యూనీసియాలో విజయము సాధించిన మిత్రమండలిసర్వసేనానియు, అమెరికను దేశీయులను అగు ఈసెన్‌హోవరుగారికి సోవియటు ప్రధానసేనాధికారియగు వాసిలెవ్స్కీగారి క్రిందివిధముగా అభినందన సందేశము పంపిరి:—

"బలీయమైన జర్మనుసేనలను జయించి మీరు మాకు గూడ సహాయపడినవారైతిరి. హిట్లరు ముఠాను అతని స్నేహితులతోసహా సమూలముగా నాశనముచేయు మన ఏకాశయము నెరవేరుటకు ట్యూనీసియా విజయము సాధనభూతమగును. మీకు విజయపరంపరలు సమకూరవలెనని ఆశించుచున్నాను. మిత్రసైకులకందరికి మా అభినందనములను అందజేయవలెను."

ఈ ఈసెన్‌హోవరుగారి ప్రత్యుత్తరము:—
"ట్యూనీసియాయుద్ధపు అఖరుఘట్టమున 2½ లక్షలమంది శత్రుసైనికులు ఖైదీలుగా మారు చిక్కిరి. 2200 శత్రువిమానములు కూలెను. ఈ నష్టమువల్ల శత్రువు క్రుంగియుండును. మీ అభ్యుదయ పరంపరలను వాంఛించుచున్నాను."

సిసిలీపై మిత్రవిమాన దాడి

పారిపోతున్న శత్రుసైనికులు 900 మందిపట్టుకోబడిరి

వాలెట్టా, మే 23:—
నే డుదయం మాల్టామీదకు శత్రువిమానాలు దాడివడలెను. మిత్రవిమానాలు ఎదిరించి తరిమివేసెను.

శత్రు విమాన దాడి

పశ్చిమ ఆస్ట్రేలియాలో ఎక్సుమౌత్ కోస్తాపైన శత్రువులేసిన బాంబులు సముద్రములో పడి నిరుపయోగమయ్యెను.

రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరు పదవి

గులాం మహమ్మదుగారు నియమింపబడెదరా?

న్యూఢిల్లీ, మే 24:—
ప్రస్తుతం హైదరాబాదులో ఆర్థికశాఖా మంత్రిగానున్న గులాం మహమ్మద్ గారిని రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరుగ నియమించుటకు ప్రభుత్వమువా రాలోచించుచుండిరని ఇచట వదంతిగ నున్నది. ఇది రరకు డిప్యూటీ గవర్నరుగనున్న దేశముఖ్ గారు, బ్యాంకుగవర్నరు పదవికి నియమింపబడుదురని ఈ విషయమై రాజప్రతినిధి ప్రకటన త్వరలోనే వెలువడునని తెలియుచున్నది.

అనుమతిపత్రంలేనిది బియ్యం రవాణా చేసినందుకు జరిమానా

మదరాసు, మే 24:—
అనుమతిపత్రం లేకుండా 10 బస్తాల బియ్యమును నగరమునుండి పశ్చిమ మాంబళమునకుపంపిన నేరమునకై సుందరమయ్యరను నతనికి రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు శ్రీ జి. వెంకటేశ్వరన్ గారివాళ దేశరక్షణ నిబంధనలక్రింద రు 50 జరిమానా విధించిరి.

అయిదవ రాజధాని మేజిస్ట్రేటు

అయిదవ రాజధాని మేజిస్ట్రేటు శ్రీయుత రమణయ్యగారు నేడు ఛార్జి పుచ్చుకొని ఎగ్మూరులో కోర్టుజరిపిరి.

బెజవాడ కొట్లాటలు

కేసులు వాయిదా

బెజవాడ, మే 22:—
బెజవాడలో హిందువులకి మహమ్మదీయులకి జరిగిన కొట్లాటల సందర్భమున బెజవాడ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు హిందువులు 19 మహమ్మదీయులు 18 మందిమీద పెట్టిన కేసును ఈ రోజున తిరిగి వాయిదా వేయబడెను.
ఒక వుత్తర హిందుస్తానీయుడున్ను మరి ఇద్దరి మీద పోలీసువారు ఆర్డినెన్సుక్రింద పెట్టినకేసు తిరిగి వాయిదా వేయబడెను.
(స్వ. వి.)

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.
బ్రాంచీ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగరు, పురసవాకం.
దక్షిణ యిండియాలోను బొంబాయిలోను అన్ని ముఖ్యమైనచోట్లను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.
అనుమతిపొంది చందా వేయబడియున్యూ రు. 60,00,000
చెల్లించిన మూలధనము (26-8-43) రు. 27,41,890
రిజర్వు ఫండు (26-8-43) రు. 29,46,915
మొత్తం రాబడులు రు. 7 కోట్లకు పైగా
అన్నివిధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.
వివరములకు బ్యాంకు తాలూకు యే ఆఫీసునైనను వ్రాసి తెలిసికొనవచ్చును.
ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరీ.

నైరృతిపసిఫిక్ యుద్ధము

పైమనాపై మిత్రవిమానములు

లండను, మే 22:—
నైరృతి పసిఫికు ప్రాంతమున పైమనా రేవులో 500 టన్నుల జపానునౌకను మిత్రవిమానములు బాంబుప్రయోగముచేత ముంచివేసెను.

శత్రు విమాన దాడి

పశ్చిమ ఆస్ట్రేలియాలో ఎక్సుమౌత్ కోస్తాపైన శత్రువులేసిన బాంబులు సముద్రములో పడి నిరుపయోగమయ్యెను.

రెజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరు పదవి

గులాం మహమ్మదుగారు నియమింప బడెదరా?

న్యూఢిల్లీ, మే 24:—
ప్రస్తుతం హైదరాబాదులో ఆర్థికశాఖా మంత్రిగానున్న గులాం మహమ్మద్ గారిని రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరుగ నియమించుటకు ప్రభుత్వమువా రాలోచించుచుండిరని ఇచట వదంతిగ నున్నది. ఇది రరకు డిప్యూటీ గవర్నరుగనున్న దేశముఖ్ గారు, బ్యాంకుగవర్నరు పదవికి నియమింపబడుదురని ఈ విషయమై రాజప్రతినిధి ప్రకటన త్వరలోనే వెలువడునని తెలియుచున్నది.

అనుమతిపత్రంలేనిది బియ్యం రవాణా చేసినందుకు జరిమానా

మదరాసు, మే 24:—
అనుమతిపత్రం లేకుండా 10 బస్తాల బియ్యమును నగరమునుండి పశ్చిమ మాంబళమునకుపంపిన నేరమునకై సుందరమయ్యరను నతనికి రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు శ్రీ జి. వెంకటేశ్వరన్ గారివాళ దేశరక్షణ నిబంధనలక్రింద రు 50 జరిమానా విధించిరి.

అయిదవ రాజధాని మేజిస్ట్రేటు

అయిదవ రాజధాని మేజిస్ట్రేటు శ్రీయుత రమణయ్యగారు నేడు ఛార్జి పుచ్చుకొని ఎగ్మూరులో కోర్టుజరిపిరి.

బెజవాడ కొట్లాటలు

కేసులు వాయిదా

బెజవాడ, మే 22:—
బెజవాడలో హిందువులకి మహమ్మదీయులకి జరిగిన కొట్లాటల సందర్భమున బెజవాడ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు హిందువులు 19 మహమ్మదీయులు 18 మందిమీద పెట్టిన కేసును ఈ రోజున తిరిగి వాయిదా వేయబడెను.
ఒక వుత్తర హిందుస్తానీయుడున్ను మరి ఇద్దరి మీద పోలీసువారు ఆర్డినెన్సుక్రింద పెట్టినకేసు తిరిగి వాయిదా వేయబడెను.
(స్వ. వి.)

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.
బ్రాంచీ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగరు, పురసవాకం.
దక్షిణ యిండియాలోను బొంబాయిలోను అన్ని ముఖ్యమైనచోట్లను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.
అనుమతిపొంది చందా వేయబడియున్యూ రు. 60,00,000
చెల్లించిన మూలధనము (26-8-43) రు. 27,41,890
రిజర్వు ఫండు (26-8-43) రు. 29,46,915
మొత్తం రాబడులు రు. 7 కోట్లకు పైగా
అన్నివిధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.
వివరములకు బ్యాంకు తాలూకు యే ఆఫీసునైనను వ్రాసి తెలిసికొనవచ్చును.
ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరీ.

అట్టూయుద్ధము:

మూడుపాయలుగా అమెరికను సేన

జపానుసేనను పూర్తిగా నాశనముచేయు ప్రయత్నం

వాషింగటను, మే 23:—
జపానుదేశమునకు పోవు మార్గమున నున్న అల్యూషియనుదీవులలో అట్టూలో అమెరికనుసేన, చిక్కుపడిన జపానుసేనను పూర్తిగా తుదముట్టింప జూచుచున్నది. అట్టూ తూర్పుభాగమున చికగాఫ్ రేవుకు పడమరగానున్న కొండలలోను నికలస్ సరస్సుకు ఉత్తరముగానున్న కొండలలోను దాగిన వృత్తశేషులను శత్రుసైనికులను మట్టుపెట్టుటకై అమెరికనుసేన మూడు పాయలుగా నీలి మూడు వైపులనుండి త్రోసికొనివచ్చుచున్నట్లు అమెరికా సంయుక్తరాష్ట్రనౌకాదళమువారు నెలవరచిన ప్రకటన ఎరిగించుచున్నది. ఈ కొండలలో కొన్ని 17 వేల ఆడుగుల ఎత్తు.

జపాను విమానాల ఎత్తులు ఫలించలేదు

అట్టూలోని అమెరికను కాల్బలమునకు వత్తాసిగా పనిచేయు రెండు అమెరికను యుద్ధనౌకలపైన రెండింజన్ల జపానుబాంబరు విమానములు పదిహేను ఒక్కసారిగా మూగియు చివరకు ఏమియు చేయజాలకపోయెను.

చైనా ముఖ్యపట్టణముపై జపాను దృష్టి

జపానుసేనల క్రొత్తయెత్తు

చుంకింగు, మే 23:—
చైనా ముఖ్యపట్టణమగు చుంకింగుపైకి విజృంభించుటకు శత్రుసేనలు క్రొత్తకార్యక్రమము నేర్పరచుకొనినవనియు ఆ కార్యక్రమము త్వరగా అమలుజరుగు ననియు ప్రముఖులు తెలిపిరి.
"యాంట్సినదీ ప్రదేశమునకు పడమరయందు రక్షించుటకు శత్రుసేనలు సర్వసిద్ధముగా నున్నవి. హోంకోనుండి ఇరాంగుకు వదలుగుగా శత్రువు సప్లయిలను విచ్చలవిడిగా వెరచేయుచున్నాడు." అని చైనా సైనికాధికారివర్గము వెలువరచిన ప్రకటనలో కలదు.

ఆంధ్రదేశ వార్తలు

పొన్నూరు

నిడుబ్రోలు, మే 19:— పొన్నూరు శ్రీ భావనారాయణ స్వామి వారి కల్యాణమహోత్సవ సందర్భమున ప్రభుత్వవ్యవసాయశాఖవారు జాతీయయుద్ధ సంఘమువారు ప్రదర్శనములను నిడుబ్రోలు ఎడ్వర్డుబోర్డు హైస్కూలులో యేర్పాటు చేసిరి. (స్వ. వి.)

కడప

మే 21:— ఈ దినము జాతీయ యుద్ధరంగ సాంకేతికము ఈ పట్టణములో జరుపబడెను. పోలీసు పెరేడు బహిరంగసభ ఏర్పాటు చేయబడెను. జిల్లా కలెక్టరు గారైన మిచ్చిల్ గారు సభకు అధ్యక్షతవహించిరి. జిల్లా జాతీయ యుద్ధరంగ అధ్యక్షులైన రావుసాహెబు పి. నారాయణరెడ్డి గారు టునీషియా విజయమును సంతోషించి మాటలాడిరి. (స్వ. వి.)

ధర్మవరం

మే 20:— ఇచ్చట పేటలోని శ్రీయశక్తి యువజనసంఘాలయ వార్షికోత్సవం అతివైభవంగ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి అధ్యక్షతను జరిగినది. డా॥ పి. టి. శ్రీనివాసాచారి గారు సభను ప్రారంభించిరి. కోటలోని సరస్వతీలయ వార్షికోత్సవం డా॥ పి. టి. శ్రీనివాసాచారి గారి అధ్యక్షతక్రింద జరిగెను. (స్వ. వి.)

హిందూపురము

మే 20:— మొన్నటిరోజు హిందూపురము విశ్వబ్రాహ్మణసంఘమువారు శ్రీ తలకాడు గోపాల కృష్ణమాచార్ల అధ్యక్షతమున సమావేశమై "శ్రీవాగీశ్వరీ సువర్ణ కార్మిక సంఘము" అనుదానిని నెలకొల్పిరి వీరు ప్రస్తుతము తమ నిత్యజీవనానికి వలసిన వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోయినందున, తాముచేయుబంగారు-వెండి నీటి పనుల కూలీలను పెంచియున్నారు. (స్వ.వి.)

ఆదవాని

మే 21:— మొన్న పౌర్ణమినాడు శ్రీవాలుకేశ్వరస్వామి దేవాలయమునందు శ్రీయుత కథాసాగరం. చిదంబరభట్లుగారి అధ్యక్షతమున "శంకరవిజయ పారాయణము - అభిషేకములు పూజలు బ్రాహ్మణ సంతర్పణము లు జరిగింపబడినవి. శ్రీ విద్వాన్ కొగర్నేటి భాస్కరశాస్త్రి గారు, శ్రీ శంకరాచార్యుల జీవితమునుగూర్చి ఉపన్యసించిరి.

ఆదవాని పురపాలక సమాజస్థులగు శ్రీ గౌరా కృష్ణయ్యశెట్టిగారు "గౌరా-నివాస్" తమమూతన గృహప్రవేశ మహోత్సవం సందర్భమున అన్నప్రదానము జరిపించిరి. (స్వ. వి.)

గుంటూరు

భీమవరం, మే 19:— మొన్న సాయంకాలము, గుంటూరు హిందూ ఎయిడెడ్, హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు (వైల్వేకాలనీ) ద్వితీయ వర్షగోత్సవము, శ్రీ సర్వా వెంకట్రామయ్య (సీనియర్ డిప్యూటి ఇనస్పెక్టరు)గారి అధిపత్యమున అతివైభవముగ జరిగినది. జూనియర్ డిప్యూటి ఇనస్పెక్టరుగా నియమింపబడిన శ్రీ గొబరర్తి సూర్యనారాయణగారికి పాఠశాలతరపున స్వాగత మొసంగబడెను. శ్రీ చోడవరపు రాధాకృష్ణశాస్త్రి గారు వచ్చిన అతిథులందరకూ స్వాగత మొసంగిరి. కొన్ని నాటకరంగములు ప్రదర్శింపబడెను. పాఠశాలభవననిర్మాణమునకు పేరెంట్సు అసోసియేషన్ కొంత మొత్తము వాగ్దానము చేసెను. (స్వ వి.)

భీమవరం రైతులకు బంజరు భూముల పంపకం

భీమవరం, మే 20:— భీమవరం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారైన శ్రీ ఐ. వి. శేషగిరి రావునాయుడు గారు, తహశీల్దారు, శ్రీ పి. సుబ్బారావు నాయుడుగారి సహాయముతో వ్యవసాయముకొరకు రైతులకు ప్రభుత్వమువారు, కోవపటేటివు డిపార్టుమెంటు ద్వారా యివ్వనిశ్చయించిన గొల్లవానితిప్ప, నాగిడిపాలెం గ్రామములలోని బంజరుభూములను ఆయా రైతులకు చీట్లుతీసి పంచిపెట్టిరి. (స్వ. వి.)

విశాఖపట్నం మునిసిపల్ పరివారల సమ్మె

విశాఖపట్నం, మే 20:— నిన్న విశాఖపట్నం మునిసిపల్ పరివార్లు భారతకమ్యునిస్టుపార్టీ, విశాఖజిల్లా కమిటీవారి యాజమాన్యమున సమ్మె చేసిరి. 6½ రూపాయలు కనీసవేతనం యివ్వాలని కేంద్రప్రభుత్వమువారు తీర్మానించినా స్థానిక పురపాలకసంఘమువారు జనవరినుండి 4½ రూపాయలు మాత్రమే యిచ్చుచున్నారనిన్నీ మిగతా రు 2/-లు యివ్వ కాలయాపన చేయుచున్నందునను యీ సమ్మె జరిగించినట్లు తెలియుచున్నది.

సాయంకాలం పరివార్లుఈరేగింపు జరిపిరి మునిసిపల్ చైర్మను హెల్త్ఆఫీసర్, కమిషనరుగార్లతో మాట్లాడగా "సగర్న మెంటునుండి కాంట్రాక్టరుగారికి రు 6½ లొకరువు భత్యం యిచ్చినట్లు" కమిషనరు శ్రీ కె. వాల్లప్పగారు వర్కర్లకు చెప్పిరి.

పై కారణమున నేడు వర్కర్లంతా యథావిధిగా వారి వారి పనులకు హాజరైరి. (స్వ. వి.)

గుంటూరులో అరెస్టులు

నెల్లూరులో శిక్షలు

గుంటూరు, మే 21:— సి. ఐ. డి. పోలీసువారు ఇంజిసోదా సందర్భములో ప్రియుత పొన్నూరు రామచంద్రరావు గారినికూడా అరెస్టు చేసిరి. ఇప్పటికి మొత్తము 6 మందిని గుంటూరులో చీరాలలో అరెస్టు చేసారు.

పాలకొండలో అరెస్టు

పాలకొండ, మే 20:— పాలకొండ తాలూకా వెలగవాడ నాస్తవ్యులు శ్రీ పరిడాల రాజారావుగారు రూపాయికి ఒక అణామారకమునకు చిల్లర యిచ్చినందున స్థానికపోలీసువారు శ్రీ పార్వతీపురము సబ్‌కలక్టరుగారివద్ద కేసుపెట్టగా నిన్నటిదినము విచారణ జరిపి 2 మాసములు శిక్షయు 50 రూపాయిలు జరిమానాయు విధించిరి. (స్వ. వి.)

నెల్లూరులో శిక్షలు

నెల్లూరు, మే 22:— 16-9-42 తేదిన నెల్లూరుజిల్లా అల్లూరులోనున్న పోలీసుస్టేషన్‌ను తనులచెట్టిరను నేరము క్రింద యీ క్రిందివారు దేశు నెల్లూరు సబుడివిజనల్ మేజస్ట్రేటువారిచే డిఫెన్సు ఇండియాచట్టముక్రింద విచారింపబడినవారును సంవత్సరములు శిక్షయు, రూ 150-0-0 లు జుల్మానాయు, అది చెల్లింపనిచో మరి 6 మాసములు శిక్షయు విధింపబడిరి.

(1) దంపూరు సుబ్బారెడ్డి, (2) బత్తెవ వెంకారెడ్డి, (3) డేగా రామచంద్రారెడ్డి, (4) పుచ్చూరు ఆదిశేషారెడ్డి, (5) యెరబోలు వేణుగోపాలరెడ్డి, (6) పొలంరెడ్డి, సుబ్బారామరెడ్డి, (7) బెజవాడ పద్మారెడ్డి, (8) నలగట్ల వెంకటసుబ్బారెడ్డి, (9) వంజుపాక వీరారెడ్డి, (10) నలగట్ల చంద్రారెడ్డి, (11) గూడూరు పుల్లయ్య, (12) పసుపులేటి సుబ్బారెడ్డి.

వీరందరికి 7 దినములలోపల అపీలుచేసుకొనవచ్చునని అనజ్ఞయిచ్చిరి. ముద్దాయిల తరపున పెద్దిరాజు, రామచంద్రరావుగారును గవర్నమెంటు తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు గారును వాదించిరి. (స్వ. వి.)

తిరిశిక్షలు నిలుపుట

పాట్నా, మే 21:— రాయలవిమానాల నైమానికులు యిరువురిని హత్యచేసిన నేరమునకై విధించబడిన ఉరిశిక్ష అమలు జరుపకుండా నిలిపియుంచబడెను.

అర్డినెన్సులో కొన్ని క్రమవిరుద్ధమనికలకత్తా హైకోర్టు స్పెషలు క్రిమినలు కోర్టులవారు తీర్పు చెప్పినందునను, ఫెడరలు కోర్టులో అపీలున్నందునను శిక్ష నిలిపిరి.

అక్. కె. పటేల్ ఐ. సి. ఎస్. రాజీనామా

నాగపూరు, మే 21:— గత ఏప్రిలు 19 తేదీ నుండి ఇండియా సివిల్ సర్వీసు నుండి రాజీనామా నిచ్చుట ఫు ఆర్. కె. పటేల్ ఐ. సి. ఎస్. గారికి ఇండియా మంత్రి అనుమతి యొసంగెనని మధ్యరాష్ట్రముల గజెట్టు ప్రకటన తెలుపుచున్నది.

జిల్లామేజిస్ట్రేటును కొట్టిన కేసులో శిక్ష

ఢక్కా, మే 23:— 1941 ఏప్రిలునెలలో ఢక్కా జిల్లాలో రహీంబాదులో హిందూ ముస్లిం కొట్లాట జరిగింది. ముస్లిములు పెద్దకుట్ర వందలమంది ఆయుధాలను ధరించి హిందువులయిళ్లలో దోపిడీలను చేశారు. కొన్నియిళ్లను తగలబెట్టారు. అప్పుడు ఢక్కాజిల్లా అడిషనలు జిల్లామేజస్ట్రేటు ఎస్. బి. హచ్చబ్రానువెలు ఐ. సి. ఎస్. గారు ఆ గ్రామంలో వున్నారు. హచ్చబ్రానువెలుగారు ప్రజలమీద రివాల్వరును కొన్నిసారులు పేల్చారు. ప్రజలు హచ్చబ్రానువెలుగారిని కొట్టారు. ఆయనకు స్మృతితప్పిపోయింది, కిందపడిపోయారు. ప్రజలు ఆయన రివాల్వరును తీసుకొని పోయారు. తిరువాత పోలీసువారు ఆయనను మిటుఫర్డు హాస్పిటలుకు తీసుకొనివెళ్లారు. దానిలో ఆయనను చాలాకాలంవరకు వుంచి చికిత్స చేశారు. పోలీసువారు 103 మందిమీద కేసు చేశారు. వారిలో 97 మందిని పోలీసువారే వదిలేశారు. ఢక్కా సబుడివిజనలు ఆఫీసరు కోర్టులో విచారణ జరిగింది. మేజస్ట్రేటు మరి నలుగురిని వదిలేశాడు. ఇంకొకడు చనిపోయాడు. తాజుద్దీను అనేవానికి పక్కవానికి మాత్రమె 18 నెలలు కఠినశిక్ష వేశాడు.

నరహరి పారెఖుగారి అరెస్టు

అహమదాబాదు, మే 23:— నరహరి పారెఖుగారిని వెనుక అరెస్టుచేసి సెక్యూరిటీఖైదీగా వుంచారు. ఈమధ్యనే వీరిని వదిలేశారు. వీరు అహమ్మదాబాదులో సబర్మతీ హరిజన ఆశ్రమంలో వున్నారు. ఈవార్త పోలీసువారు యీ ఆశ్రమంలో పారెఖుగారి గదిని సోదాచేశారు. కొన్ని కాగితాలు దొరికాయని పారెఖుగారిని అరెస్టుచేశారు.

నానాదేశముల చలామణి

నైజాంప్రభుత్వం ఉత్తరువు

హైదరాబాదు, మే 18:— 1360 హిజ్రీకి పూర్వపు రూపాయలు యిక ముందు చెల్లవనియు, మహామహిమ అలీఫాషాగారి హయాములో నిజాంగారి జూన్ 24 వ తేదీలోపుగను, ప్రస్తుత నిజాంగారి కాలమువాటిని అక్టోబరు 8 వ తారీఖులోపుగను ఖజానాలో చెల్లించి క్రొత్త రూపాయలుగాని నోట్లుగాని తీసుకొనవలసినదని ప్రజలను హెచ్చరించుచూ ప్రభుత్వ ప్రకటన వెలువడినది.

పాతరూపాయలను కరగించే వారిపైన, దాచేవారిపైన హైదరాబాదు డిఫెన్సు రూల్సుక్రింద కఠినచర్య తీసుకొనబడునని కూడా ప్రకటింపబడినది. (స్వ. వి.)

తెల్లకాగితములు వాచ్చుధరకు అమ్మినందుకు అరెస్టు

పెద్దాపురం, మే 20:— స్థానిక స్టాంపు లెండరు కటకం చినసత్యనారాయణమూర్తి తెల్లకాగితము 1 కి 0-1-3 లకు అమ్మినందుకు పోలీసువారు అరెస్టుచేసి డిప్యూటి కలక్టరు శ్రీ కృష్ణస్వామిపిళ్లెగారి యెదుట హాజరుపెట్టిరి. అతనిని రిమాండునం రుంచుటకు వారు ఆర్డరు యిచ్చిరి. ప్రస్తుతం పిఠాపురం సబ్‌జైలునం దున్నారు. (స్వ. వి.)

బెజవాడలో గొప్పఇంట వివాహము

బెజవాడ, మే 20:— ఇచట సబుజడ్జిగానున్న శ్రీ యెల్లేపెద్ది భరతశాస్త్రిగారి, తమ ప్రథమకుమార్తె చి॥ సౌ॥ లీలావతిని బందరు వాస్తవ్యులగు శ్రీ జమ్ములమడక దుర్గానాగేశ్వరరావుగారి ద్వితీయపుత్రుడు శ్రీ వెంకటకృష్ణశర్మ, బి ఎస్. సి. గారి కిచ్చి నేటిరాత్రి తమ వసతి గృహమందు వివాహ మహోత్సవము జరిపినారు. (స్వ. వి.)

కడపలో గొప్ప ఇంటి వివాహము

కడప, మే 21:— కడప న్యాయవాదులగు శ్రీ యస్. సుబ్బరామయ్యగారి పుత్రిక యగు శ్రీమతి రాజలక్ష్మమ్మ అను కన్యకకును, రిటైర్డు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. సుబ్బారావుగారి పుత్రుడగు శ్రీ బి. పి. నరసింహరావుగారికిని ఈ నెల 17 వ తేదిని ఇచ్చట పాణిగ్రహణము జరిగినది. (స్వ. వి.)

మిసారీలో వరదలు

న్యూయార్కు, మే 23:— ప్రవాహాలకల్లు గట్లుతెగిన నాలుగునదుల నీరు యీ వారాంతపు ఆదివారం మిడిల్‌వెస్టులో వేలకొలది యకరాల సారవంతమైన భూములను ముంచివేసెను. పెంటులూయీ వద్ద సుమారు 1 లక్ష యకరముల భూములు నీటిలో మునిగియున్నవి.

మిసారీనది సాధారణముగా ప్రవహించు స్థలమును దాటి సుమారు 20 మైళ్లు దూరమునకు మిసిసిపీని చేరియున్నది. ఇల్లియనాయిస్ వాబాష్ నదుల ప్రవాహములలో గంటకు ఒక అడుగువంతున నీరు ఎక్కువగుచు ఇల్లియనాయిస్ ఇండియానా ప్రదేశాలలో అనేక గ్రామాలను ముంచివేయుననే భయము కలుగుచున్నది.

నదులగట్లు తెగిపోయి చుట్టుపక్కల ప్రదేశమంతా జలమయమైనందున నడుపాయిలలో బ్రహ్మాండమైన రైల్వేయార్డులలో కొంతవరకు మునిగిపోయెను. అట్లాస్, ఇల్లియనాయిస్, సెంటులూయీ మిసౌరీలమధ్య అనేకఫాక్టరీలు మూసివేయవలసి వచ్చెను.

అల్లాబక్సుగారిమరణమునకు సంతాపం

కరాచీ, మే 23:— ఈవారాళ కరాచీలో కమ్యూనిస్టుపార్టీవారును, లేబరుయూనియను కాంగ్రెసువారు న్నూ కలసి వక బహిరంగసభను యేర్పాటుచేశారు. శ్రీ॥ శ్రీ॥ అల్లాబక్సుగారిని ప్రశంసిస్తూ చాలామంది సభలో మాట్లాడారు.

తీర్మానము

ఇద్దరుకార్మికులు దారుణంగా అల్లాబక్సుగారిని హత్యచేసినందుకు దేశమందంతటా గొప్పహాహారం బయలుదేరింది. వీరు దేశసేవలోనే తనప్రాణమును గోల్పోయారు. గనుక దేశార్థపరిత్యక్త జీవుడనే పేరు వీరికి సార్థకనామమే అవుతుంది. అన్ని మతాలవారును సంకుచితమైన సాంఘికమతురభిమానములు పూర్తిగా వదలడమే వీరికి సరియైన స్మారకచిహ్నం. సింధురాష్ట్రంలో ప్రజలందరును మత సామరస్యంకోసమున్ను జాతీయ అయికమత్యంకోసమున్ను నిరంతరమూ గట్టిపృషిని సలుపుతూవుండవలెను. వీరికుటుంబంవారికి సభవారు మనఃపూర్వకమైన సానుభూతిని తెలుపుతున్నారు. ఈ హత్య చేసినవారిని వెంటనే అరెస్టుచేసి వారికి అర్హమైన శిక్ష వేయవలెనని యీ సభవారు నొక్కితెనం వారిని కోరుచున్నారు అనే తీర్మానం సభలో యేకగ్రీవంగా ఆమోదించబడెను.

తరువాత ఖాకీస్టారు పక్షంవారు అల్లాబక్సుగారి పట్ల తమకు గల భక్తిని వెల్లడించడానికి గొప్ప వూరేగింపును జరిపారు.

ఆ. ప్రె. కాన్పూరు

స్థానిక వార్తలు

మదరాసు, మే 22:— మదరాసు విశ్వవిద్యాలయం సిండికేటు సభ్యులు యీదినమువచ్చినవారు ఎన్నికలవజిరి. [illegible] ఫ్రాంకో, బడేరు అహమ్మదు పయ్యాను, శ్రీమతి మోనా హెంసుమను, ఎ. గోపాలమీనను, డా॥ వి. వి. నారాయణస్వామినాయుడు, అబ్దుల్ సమీదుఖాను గార్లు.

రాకపోకలు

కార్మికకమిషనరు యస్. ఆర్. బ్రిస్లీ గారు నిన్నరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

యస్. డబ్ల్యూ. రఫుల్ గారు ప్రెసిడెన్సీ పోర్టుఆఫీసరు మెంగ్లూరునుండి నిన్న మదరాసుకు తిరిగి వచ్చిరి.

మదరాసు, మే 24:— ఎస్. ఆర్. బ్రిస్లీ గారు నిన్నరాత్రి ఊటీ వెళ్లిరి.

సర్ జార్జి బోసుగారు శనివారంరాత్రి ఊటీవెళ్లిరి. ఎస్. ఎ. వెంకట్రామను, సి. పి. కరుణాకరమీనను, టి. బ. కె. ఎస్. మీనను గార్లు శనివారం మదరాసువచ్చిరి.

యం. యు. సి. హాకీ

యం. యు. సి. హాకీపందెములు రేపు 25 వ తేదీని ముస్లిం యంగ్‌మెన్ క్లబ్బు పర్. యం. సి. టి. ముత్తయ్యచెట్టియార్ హైస్కూలు జట్టుకు పోటీలో ప్రారంభమగును. బెంగ్లూరు బ్లూస్ జట్టుకూడా యీ పందెములందు పోటీ చేయును.

ఎన్నికల ప్రచారసభల నిషేధం

కేంద్ర శాసనసభకు ఉపఎన్నికలలో గద్దె రంగయ్యనాయుడుగారిని బలపరచుటకు సభలుచేయ కమ్యూనిస్టుపార్టీవారు అనుమతికోరగ పోలీసుకమిషనరుగారు నిరాకరించిరి. కాంగ్రెసుసంఘాలకు వాటిని బలపరచువారి సభలు జరుపరాదని ఆగష్టు 24 తేదీ ఉత్తరువును సూచించిరి. కాంగ్రెసు అభ్యర్థికే ప్రజలు వోటుచేసి ప్రభుత్వం వారి నిషేధపు చర్యతప్పని రుజువుచేయాలని కమ్యూనిస్టు కార్యదర్శి ఎం. ఆర్. వెంకట్రామనుగారు విన్నవించుచున్నారు.

మదరాసు బిడ్యుంధరవానాశాసనం

మదరాసు గవర్నరుగారు మే 22 వ తేదీన ఆహారపుపంటల రవాణా వుత్తరువును సవరించుచు క్రొత్తశాసనమును రాష్ట్రమంతకు వర్తించునట్టిది ప్రకటించిరి. ఈ రాష్ట్రంనుండి వెలుపలకు రవాణా చేయువారు సివిలుసప్లయిసు కమిషనరువద్ద అనుమతిపత్రం ప్రతినెల 15 వ తేదీలోగా గైకొనవలెననియు, అది ఎవరికి ఎవరు పంపుచున్నది, ఎక్కడనుండి ఎక్కడికి ఏధరకు కొనిపంపుచున్నదియు తెలుపవలెననియు, కమిషనరు పెర్మిటు రద్దుచేయగానే పెర్మిటుగలవారు వాపసు చేయవలెననియు ఆ నెలలో వాడనివారుగూడ వాటిని వాపసు చేయవలెనియు విధింపబడెను.

ధాన్యము ఎకమతి నిషేధ ఉత్తరువు ధాన్యము, బియ్యము, గోధుమలు, చోళ్లు, కంబు, కొర్ర, రాగి, కనగలు, ఉలవలు, కందులు, మినుములు, కందులకు వర్తించును:—

కూచిపూడి నాట్యము

కూచిపూడి నాట్యప్రదర్శనంలో అరితేరిన వేదాంతం రాఘవయ్యగారు నిన్న (22-వ తేదీ) సాయంకాలం చెన్నపురి ఆంధ్రమహాసభవారి ఆదరణక్రింద విక్టోరియా పబ్లికుహాలులో కూచిపూడి నాట్యప్రదర్శనలు జరిపారు. సామ్రాజ్య, కమలకుమారి మొదలైన రాఘవయ్యగారి నాట్యబృందమంతా ఇందులో పాల్గొన్నది ఆర్కెస్ట్రా మొదలైన కొత్తపద్ధతులలో ప్రదర్శనం జరిగింది. వీరు ప్రదర్శించిన నాట్యాలలో కెట్లా ముఖ్యంగా శాకుంతల నాట్యము, తరంగాభిషేకము, రాధాకృష్ణ నాట్యమున్ను ఎన్నదగివున్నవి. కార్పొరేషను కమిషనరు పుల్లారెడ్డిగారు ఈ నాట్యబృందాన్నీ, వీరి నాట్యాన్నీ అభినందిస్తూ ఇటువంటి ఉత్తమ నాట్యకళ జీర్ణోద్ధారానికి ఆంధ్రమహాసభవారు ఒక నాట్యపాఠశాల ఏర్పాటుచేస్తే చాలా ఘనమైనకార్యం చేసినవారవుతారనీ, అందుకు వెంటనే పూనుకోవలసిందనీ కోరిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 24:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)		
క్రొత్తరకం మెషిన్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	93-0-0	95-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు		
గలది 1-కి చెక్కురకం	178-0-0	
ఎక్స్‌పెల్లర్	183-0-0	184-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల		
డబ్బా 1-కి	18-0-9	
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌ		
నులు గలది 1-వరకం	225-0-0	

పక్కెర

కాన్పూరు	42-9-3	44-14-0

మదరాసు, మే 24:—		
జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)		రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం		49-8-0
జపాను రేయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) తోతి		,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు) జపాను రేయాన్ నూలు		స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు		29-8-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు		22-12-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు		38-0-0
80 నెం (5 పౌనులు)		57-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు		
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)		28-0-0
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)		29-8-0
40 నెం రంగవిలాస్ (10 పౌ)		స్టాకులేదు
40 నెం కామధేను (10 పౌను)		44-8-0
40 నెం కొచిన్ (10 పౌను)		స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)		39 0-0
60 నెం కొతారి		37-12-0
60 నెం ఇతర రకాలు (5 పౌ)		35-12-0
61 ఎస్. నెం కొచ్చి (5 పౌ)		స్టాకులేదు
80 నెం. పయనీరు (5 పౌనులు)		స్టాకులేదు
80 నెం.		62-0-0
100 నెం. పయనీరు	,,	స్టాక్ లేదు
,, ,, ఇతర రకాలు		,,
28 నెం (10 పౌ)		34-8-0
30 నెం ,,		37-0-0
32 నెం ,,		38-8-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 24:—		1-0 నం
సవరను 1-కి	(టోకు ధర)	62 0-0
సవరను 1-కి	(చిల్లర ధర)	63 4 0
పెట్లా బంగారు	(తులం)	87 8 0
గోల్డు మూసా తులము 1-కి		86 8-0
వీసమెండి తులము 100-కి (రాశి)		130 0-0
వెండి తులం 1-కి		1 5 6

ఆనర్సుతో ఉత్తీర్ణుడైనాడు

"ఆ అనుదిన అల్పమోతాదే అంతపని చేసింది."

మోహియ్యుద్దీన్ కథ వినండి: అతనికి తలనొప్పి, బడలిక, వెంట బడినంతవరకు—మోహియ్యుద్దీన్ ముందుకురాగల్గిన 'లా' విద్యార్థి.

మితిమీరి కష్టపడటమే దానికి కారణం. శెలవు పుచ్చుకున్నాడు కొన్నాళ్లు—కాని, తిరిగి చదువు ప్రారంభించేసరికి, తలనొప్పి మళ్లీ వచ్చినది.

ఇక లాభంలేదనుకొని చదువు మానెయ్యటానికి సిద్ధపడ్డాడు. ఇంతట్లో కృష్చన్‌యొక్క "అనుదిన అల్పమోతాదు" రహస్యాన్ని విన్నాడు. ప్రతిరోజు ప్రొద్దున్నే ఒకచిటికెడు కృష్చన్ సేవించడం ప్రారంభించాడు.

ఒక్కవారం లేక రెండువారాల్లో అతనిలో గొప్పమార్పు కలిగింది. మనస్సు నిర్మలంగా వున్నది. ఆరోగ్యం చక్కగావున్నది. కొద్ది శ్రమతో పనంతా చేసేవారు. ఇదివరకు కష్టపడినదాంట్లో సగంసేపు కష్టపడితే అంతకుమించిన చదివేవారు,

పరీక్షకు ఆఖరురోజునకూడా మోహిద్దీను, అలసటలేకుండా, దేనికైనా సరే సిద్ధంగా నున్నాడు.

పేరాశగలిగించు ఆ స్థానాన్ని గెల్వటానికి అతనికి శక్తిగల్గించింది. కృష్చన్‌సాల్టుయొక్క ఆ "అనుదిన అల్పమోతాదే". మీవద్దనున్న వర్తకుని వద్దనుంచి కృష్చన్‌ని తెచ్చుకొనండి. ప్రొద్దున్నే 'టీ'లోగాని లేక ఒక అర్ధగ్లాసు వేడినీళ్ళలోగాని ఒక చిటికెడువేసుకుని త్రాగండి. ఒకవారం అయిన తర్వాత మీలో, విస్మయముకలిగించు మార్పును, మీరే చూడగలరు. మీ శరీరంలోని కల్మషంపోయి, చురుకుగాను, ఆరోగ్యంగాను వుంటారు.

కృష్చన్ సాల్టు

టీలో కలిపిన రుచి తెలియదు.

Kruschen Salts

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, మే 24:—		
జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)		రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం		49-8-0
జపాను రేయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) తోతి		,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు) జపాను రేయాన్ నూలు		స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు		29-8-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు		22-12-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు		38-0-0
80 నెం (5 పౌనులు)		57-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు		
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)		28-0-0
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)		29-8-0
40 నెం రంగవిలాస్ (10 పౌ)		స్టాకులేదు
40 నెం కామధేను (10 పౌను)		44-8-0
40 నెం కొచిన్ (10 పౌను)		స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)		39 0-0
60 నెం కొతారి		37-12-0
60 నెం ఇతర రకాలు (5 పౌ)		35-12-0
61 ఎస్. నెం కొచ్చి (5 పౌ)		స్టాకులేదు
80 నెం. పయనీరు (5 పౌనులు)		స్టాకులేదు
80 నెం.		62-0-0
100 నెం. పయనీరు	,,	స్టాక్ లేదు
,, ,, ఇతర రకాలు		,,
28 నెం (10 పౌ)		34-8-0
30 నెం ,,		37-0-0
32 నెం ,,		38-8-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 24:—		1-0 నం
సవరను 1-కి	(టోకు ధర)	62 0-0
సవరను 1-కి	(చిల్లర ధర)	63 4 0
పెట్లా బంగారు	(తులం)	87 8 0
గోల్డు మూసా తులము 1-కి		86 8-0
వీసమెండి తులము 100-కి (రాశి)		130 0-0
వెండి తులం 1-కి		1 5 6

ఈస్టు అండ్ వెస్టు యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, చీఫ్ యేజంట్లుగా, కర్నూలు, మెసర్సు ఎన్. జే. రెడ్డి అండ్ సన్సు పేరుతో యీ కంపెనీ తరపున యింతకాలమునుండి పనిచేయుచున్న ఎన్. జయరామరెడ్డిగారి ఉద్యోగ నియామకము నిలిపివేయబడినది. వారు యిపుడు మా చీఫ్ యేజంటుగా లేరు. కంపెనీ తరపున యే ప్రీమియము, గాని వసూలుచేయుటకు వారికి అధికారములేదు. ఈ కంపెనీ తాలూకు, యే ప్రీమియము, పాలిసీ, ప్రపోజలు, లేక యేజన్సీ గురించి యైనను యెవరైనవారితో లావాదేవీలు జరిపినచో వారి స్వంత బాధ్యతపై చేసినట్లుగా యెంచుకొనవలెను. (సం.) ఏ. ఎన్. వకీల్,

జనరల్ మేనేజరు,

ఈస్టు అండ్ వెస్టు యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్., బొంబాయి.

ఉబ్బసము, సెగ, మధుమేహము

లకు బ్రహ్మాస్త్రమువంటి మూలికా ఔషధములు మావద్ద గలవు తెప్పించుకోండి. గ్యారంటీగా పనిచేయును. సీసా రు. 2—8—0

శివ్రన్ అండు కో, తణుకు.

వేడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

వేడుదినములలో యౌవన వీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీ కాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము కలిగినట్లు తెలియును. వేడుదినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి కలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియ మునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు నొసదును అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందుకెల రూ 5/- తపాలాచార్జి రు 0-10-0 ప్రత్యేకం.

మరా:— ఆకోరనియమములు ఒకగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

4 (2-79)

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI

నిజాంరాష్ట్ర దశమాంధ్రమహాసభ

శ్రీ కొండా వేంకట రంగారెడ్డిగారి అధ్యక్షోపన్యాసము

హైదరాబాదు, మే 23: —

"భారత దేశము తన స్వాతంత్ర్యమును గోరుచు ఇట్టి క్లిష్టసమయమునను, రక్షణకై బలము అధికారస్వత్వములను ఒసంగని బ్రిటిషు సామ్రాజ్యముపై అలిగియుండినను, అక్షరాజ్య తత్వములను తీవ్రముగా నిరసించుచు ఈ శక్తులను ఎదుర్కొనవలయునను దృఢసంకల్పము కలిగియున్నది. ఈ దృఢాభిప్రాయము భారతీయులందరు, ఏపార్టీకి చేరినవారైనను సరే నిష్కల్మష విశ్వాసముతో ప్రకటించిరి. ఇట్టి సంకల్పమును కార్యరూపమునకు దెచ్చి, తమ సర్వశక్తి సామర్థ్యములను అక్షరాజ్యముల దురాక్రమణను ఎదుర్కొనుటకై వినియోగించు అవకాశములు, అందు కవసరమైన యధికారస్వాతంత్ర్యములు భారతీయులకు లేకపోవుట, యవి ప్రసాదించి బ్రిటిషుప్రభుత్వము భారతీయప్రజలం దుత్సాహము పురికొల్పకపోవుట, ఇవి మిగుల శోచనీయమైన పరిస్థితులు. ఇట్టి క్లిష్టస్థితులందు ప్రభుత్వములు తమ ప్రజాశక్తుల నాకర్షించి వారిని సంపూర్ణముగా యుద్ధవిజయమునకై వినియోగించుకొనవలయును" అంటూ హైదరాబాదు నిజాంరాష్ట్ర దశమాంధ్రమహాసభలో అధ్యక్షులు శ్రీ కొండా వేంకటరంగారెడ్డిగారు తమ యుపన్యాసమున తెల్పియుండిరి.

ఆహ్వానసంఘాధ్యక్షా, సోదరులారా!

ఈ దశమాంధ్రమహాసభకు నన్ను అధ్యక్షునిగా ఎన్నుకొని గొప్ప గౌరవము నొసంగినందులకు మీ కందరికి మనఃపూర్వకముగా కృతజ్ఞత తెల్పుచున్నాను.

ఆంధ్రమహాసభీయులుగా రాష్ట్రములోని ఆంధ్రులందరు, భూస్వాములయినను సరే రైతులయినను సరే, సాహుకారులనుదురుగాక కార్మికులయ్యెదరుగాక, వారు కేవలము తమ తమ వర్గముల అభివృద్ధి, తమ తమ ప్రత్యేక తత్వముల ప్రచారమును మాత్రమే దృష్టియందుంచుకొనక, సమష్టి యభిప్రాయమును నిర్మించుకొనుట మహాసభయొక్క ఉద్దేశ్యము. దీనికి భిన్నమగు విధానము ప్రవేశపెట్టి, మహాసభనుండి సకలాంధ్రుల సమష్టి అభిప్రాయము అదియే యని చాటుట లేక అతి తీవ్రమగు రాజకీయవిధానము అవలంబింపజేసి మహాసభకు క్లిష్టపరిస్థితులు కల్గించుట, ఈ రెండును క్షేమకరములు కానందున, ఈ విషయములలో మితవాది నగు నేను ఈ తరణమున నభ్యర్థిగా నిలచి మీచే ఎన్నుకోబడితిని.

అన్నిపార్టీలవారును ఉద్యమాభివృద్ధికై నాకు హృదయపూర్వకముగా తోడ్పడుదురని విశ్వసించుచున్నాను.

దివంగతులు

గతమహాసభతర్వాత ఈక్రింద పేర్కొనబడిన ఆంధ్రోద్యమ కార్యకర్తలు శ్రీయుతులు మల్లయ్యగుప్త, శ్రీయుత రాఘవరావు శ్రీయుత లక్ష్మీనరసింహారావుగారులు దివంగతులైరి. వీరి అందరి అకాలమరణమువలన ఉద్యమమునకు, దేశమునకును కల్గినవన్నటకు విచారము తెల్పుచు, వారి కుటుంబములకు సానుభూతిని ప్రకటించుచున్నాను.

ఆంధ్రోద్యమము

ఈ యుద్యమము గ్రంథాలయములు, వర్తకసంఘములు స్థాపించుటతో ప్రారంభమై తరువాత మహాసభరూపము దాల్చినది. ఇరువై రెండు సవత్సరములనంచి ఈ యుద్యమము సాగుచున్నది. శిశిల్లమహాసభనుంచి ప్రాముఖ్యతగాంచి ఆంధ్రులను ఏకముఖమునకు తెచ్చుచు అందరిని ఆకర్షించినది.

ఈయుద్యమము జాతి, కర్మ, మత కృష్టి భాషాభేదములు లేకుండ ఆంధ్రప్రాంతములోనుండు మొత్తము ప్రజలకు సంబంధించినదై యున్నది. ఉద్యమము ఆంధ్రప్రాంతము దరబడవలన, ఆ ప్రాంతములో ఆంధ్రము మాతృభాషగా గలవారి సంఖ్యయు, ఆంధ్రము మాతృభాషగాగలవారు కాకున్నను ఆంధ్రము తెలియువారిసంఖ్యయు, రెండుకుగా ఉండుటవలన బట్టి సహజముగా ఆంధ్రభాషకు ప్రాముఖ్యత యియ్యకతప్పదు

సభోద్దేశ్యములు

ప్రజలయొక్క సాంఘిక, విద్యావిషయిక, ఆర్థిక, రాజకీయసమస్యలన్నియు మహాసభయొక్క యుద్దేశ్యములలో చేరినవే యగును.

ఆంధ్రోద్యమము చట్టములకు లోబడి సాధ్యమైనంతవరకు ప్రభుత్వ సహకారముతో ప్రజల యిబ్బందులను తొలగించుటకు ప్రయత్నములు సల్పుచు ప్రజలకు తమ హక్కులను బాధ్యతలను తెలుపుచు పరస్పర సహకారము కలగు విషయములు వారికి బోధించుచు వారి అభివృద్ధిమార్గములను నిరూపించుచువచ్చినది.

స్వాతంత్ర్యం అవసరం

ప్రపంచం ఒక ఘోర సంగ్రామంలో మునిగియున్నది. భారతదేశము తనస్వాతంత్ర్యమును గోరుచు ఇట్టి క్లిష్టసమయమునను, రక్షణకై బలము అధికారస్వత్వములను ఒసంగని బ్రిటిషుసామ్రాజ్యముపై అలిగియుండినను, అక్షరాజ్యతత్వములను తీవ్రముగా నిరసించుచు ఈ శక్తులను ఎదుర్కొనవలయునను దృఢసంకల్పము కలిగియున్నది ఈ దృఢాభిప్రాయము భారతీయులందరు, ఏపార్టీకి చేరినవారైనను సరే నిష్కల్మష విశ్వాసముతో ప్రకటించిరి. ఇట్టి సంకల్పమును కార్యరూపమునకు దెచ్చి, తమ సర్వశక్తిసామర్థ్యములను అక్షరాజ్యముల దురాక్రమణను ఎదుర్కొనుటకై వినియోగించు అవకాశములు, అందు కవసరమైన యధికారస్వాతంత్ర్యములు భారతీయులకు లేకపోవుట, యవి ప్రసాదించి బ్రిటిషు ప్రభుత్వము భారతీయప్రజలం దుత్సాహము పురికొల్పకపోవుట, ఇవి మిగుల శోచనీయమైన పరిస్థితులు ఇట్టి క్లిష్టస్థితులందు ప్రభుత్వములు తమ ప్రజాశక్తుల నాకర్షించి వారిని సంపూర్ణముగా యుద్ధవిజయమునకై వినియోగించుకొనవలయును. ఇది ప్రజాయుద్ధమనియు, కొనకు ప్రజాస్వామ్యము నిజయమొందును గనుక ప్రజలందరు తమ రాజకీయాదర్శముల నటుంచి కృషిచేయవలయునియు ఎంత ప్రబోధము చేసినను జనులనుండి కృత్రిమమగు ఉత్సాహ ప్రదర్శనమగునుగాని దివిలవన నిజమైన శక్తి ప్రజాబాహుళ్యమునకు చేకూరదు. బ్రిటిషుప్రభుత్వమును, వారి విధానమును అక్షరశః అనుకరించు దేశీయరాజ్య ప్రభుత్వములను ఈ విషయమున గొప్పపొరపాటు గావించుచున్నవని చెప్పక తప్పదు. ఇకనైననుదృఢభావములను మార్చుకొని ప్రజల ఉద్యమములతోడను వారి రాజకీయాశయములను గుర్తించియు సానుభూతిగలిగి రాబోవు ప్రపంచనూతన విధానమున కనుకూలమగు ఆర్థిక రాజకీయ వాతావరణము నిప్పటినుండియే కలిగించినచో తీవ్రసంఘర్షణ కవకాశములు తగ్గిపోవును. ప్రజలును ఆ విధానమునకై సిద్ధపడి తమ ఆర్థికసిద్ధాంతము మార్చుకొనవలయును. లేనిచో ఆకస్మికముగా ఒక గొప్ప విప్లవకరమగు మార్పునకు సంసిద్ధులుగా నుండవలసివచ్చును. ఈ సమయములన్నిటిపైనను జాగరూకతతో నిప్పటినుండియే ఆలోచించుచు తగినవిధానముల నవలంబింపగలసియుండును.

ఆత్మరక్షణ

మనము శత్రుశక్తులను ఎదుర్కొనుటకు ఎట్లు సిద్ధముగా నుండవలెనో దానికి ఆచరణ మార్గము కానరాకున్నది. శత్రువులను ఎదురుకొనుటకు దేహబలము కాపాడుకొనుటయే గాక శస్త్రములను ఉపయోగించు విధములను తెలుసుకొని వానిని కలిగియుండవలసియున్నవి. మనకు ఈ శస్త్రములుంచుట కవకాశములేదు; శస్త్రముల నుపయోగించి నేర్చుకొనుట కవకాశము లేదు. తుదకు దేహబలము కాపాడుకొనెదమన్న వ్యాయామశాలలు పెట్టుటకుకూడ అవకాశము తక్కువ. దేనికైనను శాసనములు, నియమములు అడ్డము వచ్చును. ఇట్లుండ శత్రుశక్తులను యెదుర్కొనుట యెట్లు? ప్రభుత్వమువారు సిద్ధపరచుచున్న సైన్యములో చేరవలెనని యున్నచో జనులు చేరుతున్నారు కాని అందరు ప్రజలును అట్లు చేరలేరు లేదు దా, అందరు చేరినచో తదితర అవసరములు నెరవేరజాలవు. ఇట్టి సమయములోనైనను శత్రుశక్తుల నెదురుకొనుటకై సిద్ధముగా నుండుటకును దేశరక్షణకై సిద్ధపడుటకును ఆటంకములు గానున్న చట్టములను రద్దుపరచి అట్టి సదవకాశములను ప్రజలందరికిని కలుగజేయవలసిన అవసరము ఎంతేని గలదు.

జీవితావసరముల యిబ్బందులు

యుద్ధమువలన కట్టుబట్టలకు తినువస్తువులకుకూడ యిబ్బందులు కలిగినవి. ప్రస్తుత మీ విషయము ప్రాముఖ్యత వహించియున్నది. మనుష్య జీవితమునకు ఈ రెండు ముఖ్యమైనవి. ఈ రెండు లభించుటకు ప్రపంచములో నేవరి కొనసాగజాలదు. ఈ యిబ్బందులను తొలగించుటకు ప్రభుత్వమువారు అనేక ప్రయత్నములు గావించుచున్నారు. కాంక్షితఫలము లభించుటలేదు. దీనికి ముఖ్యకారణము యుద్ధము. ఇంకను కొన్నికారణములు లేకపోలేదు. ప్రభుత్వము ఇట్టి యిబ్బందులను తొలగించు భారము రైతులపైవేసి, ప్రస్తుతము ధాన్యముల హెచ్చిన ధరలవలన రైతులను లాభము పొందకుండునటుల చేయుట నష్టదాయకమును ముఖ్యముగా రైతులయెడల అన్యాయము గావించుటయు అగునని నా అభిప్రాయము. కావున దీనికి బదులుగా పై జెప్పినభారము ప్రభుత్వమునకు ఏపన్నులు నెల్లించనట్టి ధనికులపైనను, వర్తకులపైనను, జాగీర్దారులపైనను, హెచ్చు వేతనము సంపాదించు ఉద్యోగులపైనను, గొప్పఆదాయము గల ఇతర వృత్తులవారిపైనను విధించుట న్యాయమై యుండగలదు.

నిర్బంధితుల విడుదల

ఫెడరల్‌కోర్టుతీర్పు మన ప్రభుత్వమునకు నిర్బంధముగా ఆచరణీయము కానున్నను, దానిని ఉదాహరణముగానైన గైకొని అట్టి సంబర్భములో నిర్బంధింపబడిన వారందరిని విడుదలచేసినచో, వారికి న్యాయమునను, ప్రభుత్వమువారికి సత్కీర్తియు కలుగును. ఇటీవల వారిలో కొందరిని విడుదలచేసినందులకు ప్రభుత్వమువారికి కృతజ్ఞత తెల్పుచు మిగిలినవారిని గూడ విముక్తులచేయ ప్రార్థించుచున్నాను.

రాజ్యాంగ సంస్కరణలు

మనరాష్ట్రమందలి అమలులోనికి రాబోవుచున్న రాజ్యాంగసంస్కరణలు ఎంతమాత్రము తృప్తికరముగా లేవనియు, అని ప్రజలకు ప్రభుత్వముతో ఏమాత్రము జోక్యము కలుగకుండునటుల నిర్మింపబడినవనియు, ఈ మహాసభ పూర్వపు అధ్యక్షులు విపులముగా చెప్పియున్నారు. ఆంధ్రమహాసభయే కాక మహారాష్ట్ర, కర్ణాటకమహాసభలు కూడ రాజ్యాంగ సంస్కరణలు తృప్తికరముగా లేవని నిరాకరించియున్నవి. మొత్తము మన రాష్ట్రమునకు చెందిన మూడు ప్రాంతీయ మహాసభలతోపాటు అంజుమన్ ఇత్తిహాదుల్ ముస్లిమీన్‌వారు కూడ సంస్కరణలు నిరాకరించినారు. ఇట్లు అందరు నిరాకరించిన సంస్కరణలు ఎవరికో తెలియకున్నది. ఇట్టి సంస్కరణలు గత సంవత్సరమునుండి జిల్లా మహాసభలు జరుపుటతో ఆరంభింపబడినది. ఈ సంవత్సరము ప్రభుత్వశాఖల సలహా సంఘసభ్యుల నియామకము వచ్చినది కాని వాటిలో ఏ మహాసభవారు కూడ పాల్గొనలేదు. ఇట్లు పాల్గొనకపోవటికిని ప్రభుత్వమువారు దీనిని లెక్కింపక ఎవరినో కొందరిని జిల్లామహాసభలకు ప్రతినిధులుగాను ప్రభుత్వ శాఖల సలహాసంఘముల సభ్యులనుగాను నియమించి వాటిని కొనసాగించ ప్రయత్నించుచున్నారు. కేవలము మాట నిలుపుకొనుటకై సంస్కరణల నమలో పెట్టి వంతమాత్రమున రాజ్యాంగసంస్కరణముల ముఖ్యమగు నుద్దేశము నెరవేరదు. వీలగునంతవరకు ప్రజలయాశయములకు సమానముగా నుండినచో ప్రజలు ఊరకయే నిరాకరించరు. ప్రజాసామాన్యముచే నిరాకరింపబడిన సంస్కరణలకు గౌరవ మెంతయుండును? కనుక ప్రభుత్వమువారు ఉపేక్షింపక సంస్కరణలలోగల లోపములను సవరించి వాటిని మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి యొక్క ఛత్రచ్ఛాయన, బాధ్యతాయుత ప్రభుత్వఆదర్శముక్రింద, జనసమ్మతముగ జేసి ప్రజలందరి సహకారమును బడయుటకు ప్రయత్నించవలయును.

వాక్స్వాతంత్ర్యము

ప్రసిద్ధిగాంచిన (58) గస్తి నం 1339 ఫసలీలో బయలుదేరి వాక్స్వాతంత్ర్యమునకు భంగము కలిగించినది. ఆగస్తి వాక్స్వాతంత్ర్యమునకు భంగకర మని ప్రజలు తమ తమ అసమ్మతిని నిరామము లేకుండ తెలుపుచువచ్చిరి. ప్రభుత్వమువారు వాక్స్వాతంత్ర్యమునకు భంగము కలుగకుండునటుల చేయుటకు ప్రయత్నించుచు ఆగస్తినిరద్దుచేసి దానికిబదులుగా కొన్ని నియమములు "బహిరంగ సభానియమముల పరిరక్షణ" అను పేరుతో అంగీకరించిరి.

ఈనియమములు వాక్స్వాతంత్ర్యమును నిర్మూలించుచున్నవి. ఈ విషయములను బట్టి చూచిన (58) నిసాంగస్తి రద్దుపరచి క్రొత్తనియమములు చేసిన నను ప్రయోజనమేమియు కలిగినట్లు కనిపించదు. కనుక ఇట్టి అవకాశములు లేకుండ నియమములను పూర్తిగా రద్దుపరచవలయును. కనీసము వాటిని సవరించనైనా సవరించవలెను. బాధ్యతవహించి పనిచేయుచున్న సంస్థల పక్షమున జరుగుచున్న ప్రచారము నియమవిరుద్ధమని ప్రభుత్వాధికారులుతలంచినపుడు, సంస్థలకు తమచర్యలను సమర్థించుటకు అవకాశమైన నియ్యవలెను. ఇట్టి చర్యలు అవలంబించబడుటకుముందు మహాకమే సర్కారువారి అనుజ్ఞ పొందవలయుననువిధి యుండనైననువలయును. ఇట్లు చేసినచో ప్రజలలో శాంతియును అధికారులయందు నమ్మకమును హెచ్చుచుండును. కనుక ప్రభుత్వమువారు దీనిని శ్రద్ధతో గమనించవలయును.

ఇతర ప్రాంతముల ననుకరించుటకుకాక నిజముగా విషయప్రాముఖ్యతను గమనించి విచారణకమిటీ నేర్పరచినప్పుడు వాటిని సక్రమపద్ధతులపై ప్రజాప్రాతినిధ్యముయొక్క అవకాశములతో నియమించి విషయములను పరిష్కరింపవలెను. లేనిచో ప్రజలకు ఈ కమిటీలన్నియు బూటకములని విమర్శించుట కవకాశము కలిగించుటతప్ప వేరులాభము లేదని ప్రభుత్వమువారు గమనించవలయును.

రైతుల సమస్యలు

మనరాష్ట్రమందు, అందులో ముఖ్యముగా తెలంగాణాలో, తరిభూములు ఎక్కువగానున్నందునను, ఖుష్కిభూములు నిస్సారములైనవిగాను వాటిపై పన్నుభారము లెక్కువగానున్నందునను, వాటితోపాటు పన్నులవిధానము (జమాబందీ) చిక్కులు ఎక్కువగా నున్నందునను, తెలంగాణా రైతులు చాల యిబ్బందులపాలగుచున్నారు. వారిస్థితి దినదినము క్షీణించుచున్నది.

రెవిజన్‌లతో ఖుష్కిభూముల పన్ను హెచ్చింపబడినది. కొన్ని భూముల పన్ను పూర్వముకంటె రెండింతలు అయినది. ఈ విధముగా రైతులభారము తగ్గించుటకు బదులు హెచ్చించబడినది. ఇప్పుడు ఆదాయపుపన్ను (యిన్‌కంటాక్సు) విధించు ప్రయత్నము ఆరంభించినట్లు పత్రికలవలన తెలియుచున్నది. ఆదాయపుపన్ను విధించుటచే రైతులభారము తగ్గదు. వారి భారము తగ్గించకయే ఆదాయపుపన్ను విధించిన ప్రజలలో అశాంతి కలుగును. మొదటిలో రైతుభారము తగ్గించి అట్టి నష్టము పూర్తి చేయుటకు ఆదాయపుపన్ను విధించు మార్గము అవలంబించిన అది సమంజసముగ నుండును.

మనరాష్ట్రమందలి బాలబాలికలకు ప్రాథమికవిద్య మొదలు ఉన్నత విద్యవరకు మాతృభాషద్వారా విద్యాబోధన గరపవలసిన అవశ్యకతను, ఉత్కృష్టతను ప్రభుత్వము గమనించదగును. మతవిద్య నిర్బంధ మొనర్చుట క్రమము కాదు.

విద్యాప్రోత్సాహకులని ప్రఖ్యాతిగాంచిన మన ప్రభుత్వముతో రీతిమయమును పునరాలోచించి, దోషయులగు యువకుల భవిష్యత్తును దృష్టియందుంచి, ప్రజలకు తమ ద్రవ్యముతో కళాశాలల నేర్పాటుచేసికొనుటకవకాశములు కల్పించుట వారిదిధి. అమ్మి పెట్టనయినవలయును, అడుగుకొని తినవయ్యనైనవలెను అను సామెత అందరు ఎరిగినదే కదా!

మనమహాసభలో ఏపార్టీవారైనను తమ తీవ్రవిధానమును మహాసభయొక్క వేదికపై ప్రవేశపెట్టి తన్మూలముగా ఆ విధానము ఈ రాష్ట్రపు ఆంధ్రుల సమష్టి అభిప్రాయమని నిరూపించవలచినచో అది సక్రమమైన ప్రజాహితజీవనము కాదనిమాత్రము మనవిచేయుచున్నాను,

స్వామీస్ బాలజీవన్
పసిబిడ్డలు
ఈ ఉడుకు
తాపపు తాకిడిని
తట్టుకోగల్గుటకు
స్వామీస్ బాలజీవన్
ఇవ్వండి.
వారిని సౌఖ్యపెట్టండి.
1 జౌ॥ రు 0-7-0 4 జౌ॥ రు 1-6-6.
అశ్విన్ కుమార్ ఫార్మసీ
నర్సాపురం.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

రూ. 1000 బహుమానము

బుతుస్రావం: హెన్సోలైఫ్ పిల్సు ఏ కారణంవల్ల యింతకాలం మయినా ఆగిపోయిన ఋతుస్రావమునైనా ఒక్కరోజులో సరిచేసి, నెలనెలకు ముట్లు అయ్యేటట్లు కుదర్చగలదు. వెల రు. 5-8-0. ఎ. పి. పార్టీ అదనం. హెన్సోలైఫ్ స్పెషల్: బాధ లేకుండ ఋతుకాలమును తిరిగి సమకూర్చును. ఖరీదు రు. 12-4-0. 100% గ్యారంటీ.

జననిగ్రహం: వంపా: బిడ్డలు పుట్టకుండా వుండడానికి నమ్మకమైన, సురక్షితమైన మార్గం. కండోమ్‌లాగా పూచీకత్తుకుండు. వెల రు. 3-4. శాశ్వతంగా బిడ్డలు పుట్టకుండుటకు పూచీకత్తుకుండు వెల రు. 7-4. లాగా గుణమియ్యలేదని తెలిపితే డబ్బు తిరిగి పంపివేయుటకు గ్యారంటీ. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి. 3 (2-79)

ఈ మందులలో యేవైనా పనిచెయ్యలేదని ఋజువుచేసినవారికి రు. 1000 లు బహుమతి.

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Gwalimandi, LAHORE.



త్రగు జాగ్రతతో వాడిన సబ్బులు ఇతోధికముగా మన్నును. 501 సబ్బులు చాలకాల ముపయోగపడుటకు ప్రత్యేకముగా తయారుచేయబడినప్పటికి, మీ రీదిసున సూచనల ననుసరించినచో నిజముగా నాశ్చర్యకరమగు మొత్తమును నిలువజేయగలరు.

501 SOAPS

బిళ్లలుగాను, ముక్కలుగాను, కడ్డీలుగాను, పెట్టెలతో 501 స్పెషల్‌గాను దొరకును; మరియు వివిధమగు నాజాకుదుస్తులను పరిశుభ్రము చేయుటకును, అంటుక్రిములను పోగొట్టుటకును; సిల్క్ ఫ్లేక్స్, కార్బాలిక్ సబ్బులుకూడ దొరకును.

A TATA PRODUCT

అన్నిటికంటె నిది ప్రధాన విషయము. ఇతరులను కూడ సబ్బు వాడలేనని నుర్తించి, మీకు బలము సబ్బుకంటె హెచ్చుకానకుడు.

టాంకో సేల్స్ డిపార్టుమెంటు,
మద్రాసు - సికింద్రాబాదు.
తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్., తాతాపురం-బొంబాయి.

దశమాంధ్ర మహిళాసభ

ఆహ్వానసంఘాధ్యక్షురాలు మంగతాయారమ్మగారి ఉపన్యాసం

హైదరాబాదు, మే 23:— ఆహ్వానసంఘాధ్యక్షురాలు శ్రీమతి రాణి అలీమేలు మంగతాయారమ్మ (పాలవంచ సంస్థానం) గారు తమ స్వాగతోపన్యాసమున ఇట్లు చెప్పిరి.

స్త్రీ జనాభ్యుదయమునకు ఆహారము తర్వాత విద్యాసమస్య అతికఠినమైనదని స్వానుభవమే చెప్పుచున్నది. వెనుకటి మహిళామహాసభలలో విద్యావ్యాప్తిని గురించి పెక్కుసార్లు తీర్మానములు గావింపబడినవి. అవి గడిచిన రెండు సంవత్సరములలో కొంతవరకు ఆచరణముందు పెట్టబడినప్పటికిన్ని, ఇంకను మనఆదర్శములు పూర్తిగా ఫలించినట్లుకాదు. నేడు స్త్రీల విద్యావసరమునుగూర్చి చెప్పుట అనవసరము. కాని వాని కార్యరూపమున సాధించుటకై ఒకటి, రెండుసూచనలు చేయుట అప్రస్తుతము కాదని తలంచెద. నాదృష్టికి స్త్రీ విద్యావ్యాప్తిని, ప్రాథమికపాఠశాలల మూలమున కాపించుట మేలని గోచరించుచున్నది. మన ఆంధ్రసంస్కృతిని వాటి మూలమున వ్యాపింపజేయుట అవసరము. పల్లెటూళ్లలో సరాకారిపాఠశాలలుండినను, వాటికి ప్రక్కగా ప్రజలుకూడ శ్రమయనక కృషి సలిపి ఖాన్గీ ప్రాథమిక పాఠశాలలు విరివిగా స్థాపింపవలసి యున్నది. అది యొక్కసారిగా చేయుట కష్టసాధ్యమైనను ముందు జిల్లాకేంద్రములలో, అట్టి పాఠశాలలను జిల్లా సంఘముల యాజమాన్యమున స్థాపించి క్రమముగా తాలూకా సంఘములవల్లను, పిదప గ్రామసంఘముల వల్లను అట్టికృషి చేయించుట ప్రయత్న సాధ్యమని నాతలంపు.

వయోజన విద్య

వాటి కనుబంధముగా స్త్రీలలో వయోజన విద్యనుగూడా స్థాపింపచేయుటకు పాటుపడవలసి యున్నది వయోజనవిద్యలో ముఖ్యముగా భారతదేశము వెనుకబడియున్నప్పుడు స్త్రీలమాట వేరుగా చెప్పనవసరము లేదు. ముందుగా మన సోదరీమణులు తక్కిన తమ గృహకృత్యములతోపాటు నిత్యగా రెండు గంటలసేపైనను ప్రతిదినమును విద్యనేర్చుకొనుటకు ప్రోత్సహించబడవలసియున్నది. మహిళా సంఘపక్షమున వ్యాప్తిజేయు వయోజన విద్యా స్వరూపము ఒక ఉపన్యాసముద్వారా నిర్ణయించి, ప్రణాళిక సిద్ధముచేయుట అవశ్యకమనియు నేను సూచించుచున్నాను.

దాయీల కేంద్రము

జ్ఞానాభివృద్ధికి విద్య యెంత అవసరమో జాతినిర్మాణమునకు శరీరరక్షణ ముంతే అవసరము. అందుచే విద్యాశాలగల ప్రతికేంద్రమునందును దాయీలకేంద్ర మొకటి యుండుట అత్యావశ్యకము. మన దేశమున ప్రత్యేక శిక్షణపొందిన దాయీలు కరవగుటచేత, ప్రసవసమయములలో స్త్రీల మరణసంఖ్య హెచ్చుగానున్నదని మనము గుర్తింపవలెను. ఇట్టి యవసరమును దృష్టియందుంచుకొని, మన మహాఘనతరహించిన శ్రీ శ్రీ శ్రీ బిరారు యువరాణిగారు రాష్ట్రములోని వివిధ ప్రాంతములలో దాయీల కేంద్రములను స్థాపింపదలచి, ప్రస్తుతము నిజామాబాదు జిల్లాలో యిట్టి కేంద్రము నెలకొలిపియున్నారు. వారు చేయుచున్నకృషి శీఘ్రముగా ఫలించి కొలదిని, మన కెక్కువ సౌకర్యము లేర్పడగలవు. తెలంగాణా ప్రాంతమున భాష అడ్డురాకుండ ఆంధ్రస్త్రీలు, పైకేంద్రములలో చేరి, తగినశిక్షణపొంది దేశసేవమునకు తోడ్పడగలందుకు కోరుచున్నాను. ఈ విషయమున మహిళాసభవారు శ్రద్ధవహించి, మున్ముందు కొంతమంది స్త్రీలకు తగినవసతి సౌకర్యములు కలిగించి సహాయపడినచో క్రమముగా ప్రజలలో తగిన ప్రబోధమేర్పడి మన ఆదర్శములు నిర్వహింపబడగలవు మనకు ఒకపత్రిక అవసర మెంతయోగలదు.

నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభ

శ్రీ కొండా వేంకట రంగారెడ్డిగారి అధ్యక్షోపన్యాసము

హైదరాబాదు, మే 23: —

"భారత దేశము తన స్వాతంత్ర్యమును గోరుచు ఇట్టి క్లిష్టసమయమునను, రక్షణకై బలము అధికారస్వత్వములను ఒసంగని బ్రిటిషు సామ్రాజ్యముపై అలిగియుండినను, అక్షరాజ్య తత్వములను తీవ్రముగా నిరసించుచు ఈ శక్తులను ఎదుర్కొనవలయునను దృఢసంకల్పము కలిగియున్నది. ఈ దృఢాభిప్రాయము భారతీయులందరు, ఏపార్టీకి చేరినవారైనను సరే నిష్కల్మష విశ్వాసముతో ప్రకటించిరి. ఇట్టి సంకల్పమును కార్యరూపమునకు దెచ్చి, తమ సర్వశక్తిసామర్థ్యములను అక్షరాజ్యముల దురాక్రమణను ఎదుర్కొనుటకై వినియోగించు అవకాశములు, అందు కవసరమైన యధికారస్వాతంత్ర్యములు భారతీయులకు లేకపోవుట, యవి ప్రసాదించి బ్రిటిషు ప్రభుత్వము భారతీయప్రజలం దుత్సాహము పురికొల్పకపోవుట, ఇవి మిగుల శోచనీయమైన పరిస్థితులు ఇట్టి క్లిష్టస్థితులందు ప్రభుత్వములు తమ ప్రజాశక్తుల నాకర్షించి వానిని సంపూర్ణముగా యుద్ధవిజయమునకై వినియోగించుకొనవలయును. ఇది ప్రజాయుద్ధమనియు, కొనకు ప్రజాస్వామ్యము నిజయమొందును గనుక ప్రజలందరు తమ రాజకీయాదర్శముల నటుంచి కృషిచేయవలయునియు ఎంత ప్రబోధము చేసినను జనులనుండి కృత్రిమమగు ఉత్సాహ ప్రదర్శనమగునుగాని దివిలవన నిజమైన శక్తి ప్రజాబాహుళ్యమునకు చేకూరదు. బ్రిటిషుప్రభుత్వమును, వారి విధానమును అక్షరశః అనుకరించు దేశీయరాజ్య ప్రభుత్వములను ఈ విషయమున గొప్పపొరపాటు గావించుచున్నవని చెప్పక తప్పదు. ఇకనైననుదృఢభావములను మార్చుకొని ప్రజల ఉద్యమములతోడను వారి రాజకీయాశయములను గుర్తించియు సానుభూతిగలిగి రాబోవు ప్రపంచనూతన విధానమున కనుకూలమగు ఆర్థిక రాజకీయ వాతావరణము నిప్పటినుండియే కలిగించినచో తీవ్రసంఘర్షణ కవకాశములు తగ్గిపోవును. ప్రజలును ఆ విధానమునకై సిద్ధపడి తమ ఆర్థికసిద్ధాంతము మార్చుకొనవలయును. లేనిచో ఆకస్మికముగా ఒక గొప్ప విప్లవకరమగు మార్పునకు సంసిద్ధులుగా నుండవలసివచ్చును. ఈ సమయములన్నిటిపైనను జాగరూకతతో నిప్పటినుండియే ఆలోచించుచు తగినవిధానముల నవలంబింపగలసియుండును.

ఆత్మరక్షణ

మనము శత్రుశక్తులను ఎదుర్కొనుటకు ఎట్లు సిద్ధముగా నుండవలెనో దానికి ఆచరణ మార్గము కానరాకున్నది. శత్రువులను ఎదురుకొనుటకు దేహబలము కాపాడుకొనుటయే గాక శస్త్రములను ఉపయోగించు విధములను తెలుసుకొని వానిని కలిగియుండవలసియున్నవి. మనకు ఈ శస్త్రములుంచుట కవకాశములేదు; శస్త్రముల నుపయోగించి నేర్చుకొనుట కవకాశము లేదు. తుదకు దేహబలము కాపాడుకొనెదమన్న వ్యాయామశాలలు పెట్టుటకుకూడ అవకాశము తక్కువ. దేనికైనను శాసనములు, నియమములు అడ్డము వచ్చును. ఇట్లుండ శత్రుశక్తులను యెదుర్కొనుట యెట్లు? ప్రభుత్వమువారు సిద్ధపరచుచున్న సైన్యములో చేరవలెనని యున్నచో జనులు చేరుతున్నారు కాని అందరు ప్రజలును అట్లు చేరలేరు లేదు దా, అందరు చేరినచో తదితర అవసరములు నెరవేరజాలవు. ఇట్టి సమయములోనైనను శత్రుశక్తుల నెదురుకొనుటకై సిద్ధముగా నుండుటకును దేశరక్షణకై సిద్ధపడుటకును ఆటంకములు గానున్న చట్టములను రద్దుపరచి అట్టి సదవకాశములను ప్రజలందరికిని కలుగజేయవలసిన అవసరము ఎంతేని గలదు.

జీవితావసరముల యిబ్బందులు

యుద్ధమువలన కట్టుబట్టలకు తినువస్తువులకుకూడ యిబ్బందులు కలిగినవి. ప్రస్తుత మీ విషయము ప్రాముఖ్యత వహించియున్నది. మనుష్య జీవితమునకు ఈ రెండు ముఖ్యమైనవి. ఈ రెండు లభించుటకు ప్రపంచములో నేవరి కొనసాగజాలదు. ఈ యిబ్బందులను తొలగించుటకు ప్రభుత్వమువారు అనేక ప్రయత్నములు గావించుచున్నారు. కాంక్షితఫలము లభించుటలేదు. దీనికి ముఖ్యకారణము యుద్ధము. ఇంకను కొన్నికారణములు లేకపోలేదు. ప్రభుత్వము ఇట్టి యిబ్బందులను తొలగించు భారము రైతులపైవేసి, ప్రస్తుతము ధాన్యముల హెచ్చిన ధరలవలన రైతులను లాభము పొందకుండునటుల చేయుట నష్టదాయకమును ముఖ్యముగా రైతులయెడల అన్యాయము గావించుటయు అగునని నా అభిప్రాయము. కావున దీనికి బదులుగా పైజెప్పినభారము ప్రభుత్వమునకు ఏపన్నులు నెల్లించనట్టి ధనికులపైనను, వర్తకులపైనను, జాగీర్దారులపైనను, హెచ్చువేతనము సంపాదించు ఉద్యోగులపైనను, గొప్పఆదాయము గల ఇతర వృత్తులవారిపైనను విధించుట న్యాయమై యుండగలదు.

నిర్బంధితుల విడుదల

ఫెడరల్‌కోర్టుతీర్పు మన ప్రభుత్వమునకు నిర్బంధముగా ఆచరణీయము కానున్నను, దానిని ఉదాహరణముగానైన గైకొని అట్టి సంబర్భములో నిర్బంధింపబడిన వారందరిని విడుదలచేసినచో, వారికి న్యాయ